RNI NO. TELTEL/2022/83470
manasakshi.in

# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి



3లో
రామోజీకి నిర్మలా సీతారామన్ నివాళి



3లో
కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా సోనియా

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :263 | ఆదివారం 09 జూన్ 2024 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు



సమగ్ర విచారణ జరపాలన్న కెటిఆర్

కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అయితే నీట్ ఎగ్జామ్ విషయంలో బీఆర్ఎస్ తరపున పలు ప్రశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కేటీఆర్ కేంద్రం ముందుంచారు.

2లో



2లో

## నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన ఆర్టీసి

# నేడు ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం




- మోడీతో ప్రమాణం చేయించనున్న రాష్ట్రపతి
- ప్రమాణస్వీకారోత్సవానికి ముస్తాబైన రాష్ట్రపతి భవన్
- సాయంత్రం 7.15 గంటలకు ప్రమాణ కార్యక్రమం
- ఢిల్లీ అంతటా భద్రత కట్టుదిట్టం..కమెండోల పర్యవేక్షణ
- ఢిల్లీకి చేరుకుంటున్న విదేశీ ప్రముఖులు

**న్యూఢిల్లీ,మనసాక్షి:** నరేంద్రమోదీ మూడోసారి భారతదేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన ప్రధానిగా ప్రమాణం చేస్తారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు కూడా ప్రమాణం చేస్తారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని, మంత్రులతో ప్రమాణం చేయిస్తారు. మోడీ వరుసగా మూడోసారి ప్రమాణం చేయడం ద్వారా తొలిప్రధాని నెహ్రూ రికార్డును సమం చేయబోతున్నారు.

ఇప్పటికే 2014, 2019ల్లో ఆయన రెండు పర్యాయాలు ప్రధానిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మరోసారి ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టడంతో.. ఎన్డీఏ ఎంపీలంతా కలిసి మోదీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. దాంతో ఆయన మూడోసారి పీఎంగా ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమయ్యారు.

సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ పార్లమెంటరీ పార్టీ తన నాయకుడిగా ఎన్నుకున్న తర్వాత జూన్ 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని నరేంద్ర మోదీని తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అధికారికంగా కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే గెలుపుతో మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. 2014, 2019లో కాకుండా ఈ సారి మ్యాజిక్‌ఫిగర్(272)ని బీజేపీ స్వతహాగా సాధించలేకపోయింది. 240 సీట్ల వద్దే ఆగిపోయింది. దీంతో కూటమిలోని తెలుగుదేశం(టీడీపీ), జనతాదళ్ యునైటెడ్(జేడీయూ), శివసేన కీలకంగా మారాయి.

## కారుకు బ్రేకులు!



2లో

బిఆర్ఎస్ పూర్తిగా చతికిల పడినట్లేనా ?

పార్లమెంట్ ఫలితాల తరవాత కింకర్తవ్యం

అధినేత భేటీకి ఈ అధికారే అడ్డుగా మారడంతో తమ సమస్యలే కాకుండా ప్రజా క్షేత్రంలోని నిజ సమస్యలు కూడా సిఎం దృష్టికి చేరేవి కాదని ఫలితంగా ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా అధికారం కోల్పోవలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి సిఎం కెసిఆర్‌కు నీడలా ఉండేవారు. ఆయన కేంద్రంలో మంత్రిగా పని చేసినప్పుడు కూడా రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ పేషీలో నిర్ణయాత్మక పాత్ర వహించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్‌కు చివరి దాకా వెన్నంటి ఉన్నారు. కాని ఇప్పుడు ఆయన వ్యవహార శైలిపై పలు రకాలుగా ఆరోపణలు వస్తున్నాం




2లో

## బయటపడుతున్న ధరణి అక్రమాలు

ధరణి మొదలు పెట్టినప్పటి నుంచే వివాదాలు, రైతుల ఆత్మహత్యల బెదిరింపులు, పంచాయితీలు, కొట్లాటలు నడిచాయి. అక్రమాలను పట్టించుకోని కెసిఆర్.. ధరణిపై విమర్శలు చేసే వారిని బంగాళాఖాతంలో విసిరేయాలని కెసిఆర్ స్వయంగా పిలుపునిచ్చారు.



2లో

## మీడియా దిగ్గజం రామోజీ కన్నుమూత

- అస్వస్థతలో ఆస్పత్రిలో తుదిశ్వాస
- ఫిలిం సిటీకి భౌతిక కాయం తరలింపు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం
- ఘనంగా నివాళి అర్పించిన ప్రముఖులు

రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. సీడబ్ల్యూసీ సమావేశంలో కోసం రేవంత్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ఆదేశాలు జారీచేశారు. ఇదిలావుంటే ఫిలిం సిటీకి తరలివచ్చిన ప్రముఖ నేతలు రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## రాహుల్ జోడోతో పెరిగిన కాంగ్రెస్ బలం

సిడబ్ల్యూసి సమావేశంలో ఖర్గే వెల్లడి

**న్యూఢిల్లీ,మనసాక్షి:** రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు ఓట్లు సీట్లు పెరిగాయన్నారు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే. మణిపూర్ లో రెండు సీట్లు గెలుచుకున్నామని, మహారాష్ట్రలో అతిపెద్ద పార్టీగా అవతరించామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన సిడబ్ల్యూసి సమావేశంలో పాల్గొన్న ఖర్గే.. ప్రజలు పార్టీపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయొద్దన్నారు. ఇండియా కూటమి పలు రాష్ట్రాల్లో గణనీయమైన పాత్ర పోషించిందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక హాజరైన



మీటింగ్ లో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ అఒ సుక్విందర్ సింగ్, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, అచిఅ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర రాజనర్సింహ, అటెండ్ అయ్యారు.

## కేంద్ర కేబినెట్‌లో తెలుగు రాష్ట్రాలకే పెద్దపీట!

**ఢిల్లీ,మనసాక్షి:** కేంద్రంలో కొలువుదీరబోయే ఎన్డీయే ప్రభుత్వ మంత్రివర్గంలో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట దక్కనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో బీజేపీ తన స్థానాల్ని డబుల్ చేసుకోగా.. ఏపీలోనూ కూటమి ద్వారా మంచి ఫలితాన్నే రాబట్టుకోగలిగింది. దీంతో తెలంగాణ నుంచి ఇద్దరు లేదా ముగ్గురికి, అలాగే ఏపీ నుంచి ఐదారుగురికి కేబినెట్‌లో చోటు దక్కవచ్చనే సంకేతాలు అందుతున్నాయి.తెలంగాణ నుంచి కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా కొనసాగే అవకాశం కనిపిస్తోంది. అయితే బీసీ కోటాలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కు మంత్రి పదవి దక్కవచ్చనే ప్రచారం ఊపందుకుంది. ఇక.. మహిళా కోటాలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు కేంద్ర సహాయ మంత్రి పదవి దక్కే అవకాశాలున్నాయి. ఇక.. కేంద్ర కేబినెట్‌లో బెర్త్ ఆశిస్తున్న ఈటల రాజేందర్‌కు.. తెలంగాణ బీజేపీ పగ్గాలు అప్పగించవచ్చనే చర్చ ఆ పార్టీలో నడుస్తోంది.ఏపీ బీజేపీ నుంచి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, సీఎం రమేష్‌కు మంత్రివర్గంలో చాన్స్ దక్కనున్నట్లు తెలుస్తోంది. జనసేన నుంచి బాలశౌరికి సహాయ మంత్రి పదవి దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా కూటమిలో కీలకంగా మారిన టీడీపీ నుంచి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌కు, రాయలసీమ నుంచి పార్థసారధికి మంత్రివర్గంలో ఛాన్స్ దక్కనున్నట్లు తెలుస్తోంది.మంత్రివర్గ కూర్పుపై కొనసాగుతున్న కసరత్తు.. ఎన్డీయే భాగస్వామి పక్షాల అధినేతలతో విడివిడిగా శుక్రవారం జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సమావేశమయ్యారు. మంత్రివర్గంలో కోరుకుంటున్న పదవులు, స్థానాలపై నేతలు చర్చించారు. ఇవాళ కూడా మంతివర్గ కూర్పుపై కసరత్తు కొనసాగుతోంది. టీడీపీ, జేడీ(యూ)కు అధిక ప్రాధాన్యం కలిగిన శాఖలు దక్కే అవకాశం కనిపిస్తోంది. టీడీపీ నుంచి రామ్మోహన్



నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌కు కేబినెట్‌లో ఛాన్స్ లభించనుంది. మరో ఇద్దరికి సహాయ మంత్రి పదవులు లభించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మంత్రివర్గం రేసులో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు ఉన్నారు.రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే మంత్రిత్వ శాఖలు తీసుకుంటామని టీడీపీ నేత రామ్మోహన్ నాయుడు అన్నారు. పట్టణాభివృద్ధి, జలవనరుల శాఖ, పరిశ్రమల శాఖలను టీడీపీ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక.. జనసేన నుంచి బాలశౌరికి సహాయ మంత్రి అవకాశం లభించనున్నట్లు సమాచారం. ఏపీ బీజేపీ కోటాలో పురందేశ్వరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. మంత్రి పదవి కోసం ముమ్మరంగా సీఎం రమేష్ లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రివర్గంలో ఎన్డీయే పక్ష పార్టీలు భాగస్వామ్యం కానున్నాయి. కీలకమైన హెూమ్, ఆర్థిక, రక్షణ విదేశాంగ శాఖలు బీజేపీకే కేటాయించనున్నట్లు సమాచారం. మూడు మంత్రి పదవులు, రెండు సహాయ మంత్రి పదవులను టీడీపీ కోరుతున్నట్లు తెలుస్తోంది.టీడీపీకి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి దక్కే అవకాశం ఉ?న్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. జేడీ(యూ) మూడు మంత్రి పదవులు కోరుతున్నట్లు తెలుస్తోంది.

# జగన్, కెసిఆర్‌లకు బుద్ధి చెప్పిన ప్రజలు: వివేక్

**తిరుమల:** తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్, జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. అహంకారంతో విర్రవీగితే ప్రజలు ఇలాగే సమాధానం చెప్తారని ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.. తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో మోడీకి సైతం ఆదరణ తగ్గిందని, దానికి ఎన్డీయే కూటమి గెలుపొందని సీట్లే నిదర్శనమన్నారు ఎమ్మెల్యే వివేక్. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఈడీ, సీబీఐలతో అభ్యర్థులను బెదిరించి గెలవాలని చూసిందని ఆరోపించారు. కానీ ప్రజలంతా గమనిస్తున్నారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజారిటీ వచ్చిందన్నారు. పెద్దపల్లి ఎంపీగా వంశీకృష్ణ మంచి మెజారిటీతో గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అహంకార నేతలకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.

# కారు'కు బ్రేకులు!

**హైదరాబాద్:** పార్లమెంట్ ఫలితాల తరవాత తెలంగాణలో బిఆర్ఎస్ పూర్తిగా చతికిల పడినట్లే. ఊతకర్ర పట్టుకుని లేద్దామన్నా లేవలేని పరిస్థితి. కనీసం ఒక్కసీటు కూడా దక్కించుకోలేక పోయారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడో ఒకచోట గెలిచినా పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తికి ఇవి అద్దం పట్టాయి. దీనికితోడు ఇక ముున్ముందు అక్రమాలకు సంబంధించిన కేసులు కూడా వెన్నాడనున్నాయి. పార్టీలో ఉన్న కేడర్ కూడా ఇప్పటికిప్పుడు నమ్మి వెన్నంటి నడిచేంతగా పరిస్థితలు ఉండవు. ఫోన్ ట్యాపింగ్, భూ ఆక్రమణలు, ధరణి దగుల్బాజీ వంటి అక్రమాలన్నీ ఇక తన్నుకు వస్తాయి. కాళేశ్వరం అవినీతి కళ్లకు కనిపిస్తోంది. దర్యాప్తు సంస్థలు ఇప్పటికే అవకతవకలు జరిగాయని ఘోషిస్తున్నాయి. ఈ సమసయంలో కాంగ్రెస్ను తిడుతుంటే కలసివచ్చేదేమీ లేదు. అలాగే ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా కదలలేని పరిస్థితి వస్తుంది. కేసుల నుంచి తప్పించుకునే వీలుండదు. తూఛ్ అని కొట్టి పారేయడానికి లేదు. కక్షసాధింపు చర్యలు అనడానికి కూడా లేదు. ఎందుకంటే అన్నీ కళ్లముందే

కనిపిస్తున్నాయి. అధికారులను నమ్ముకుని, స్వార్థాన్ని జోడించి చేసే పాలన ఇలాగే ఉంటుంది. ఇకపోతే కెసిఆర్ హయాంలో కూడా సిఎంఒలో కార్యదర్శిగా పని చేసిన రాజశేఖర్ రెడ్డి వ్యవహార శైలిపై కూడా ప్రస్తుతం రాజకీయ అధికార వర్గాల్లో దుమారం రేగుతున్నది. రాజశేఖర్ రెడ్డి కూడా కెసిఆర్‌ను ప్రజా ప్రతినిధులకు దూరం చేశారని, ఏనాడు వారు ప్రజా సమస్యలతో ప్రగతి భవన్‌కు వస్తే వారిని కెసిఆర్‌తో కలిసే అవకాశం కల్పించే వారు కాదని మాజీ ఎంఎల్ఎలు అంటున్నారు. తమ అధినేతను కలిసే అవకాశం నిరాకరించడమే కాకుండా అపాయింట్‌మెంట్ పేరిట గంటల తరబడి నిరీక్షణకు గురి చేసేవాడని వారు చెబుతున్నారు. అధినేత భేటీకి ఈ అధికారే అడ్డుగా మారడంతో తమ సమస్యలే కాకుండా ప్రజా క్షేత్రంలోని నిజ సమస్యలు కూడా సిఎం దృష్టికి చేరేవి కాదని ఫలితంగా ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా అధికారం కోల్పోవలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి సిఎం కెసిఆర్‌కు నీడలా ఉండేవారు. ఆయన కేంద్రంలో మంత్రిగా పని చేసినప్పుడు కూడా రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ పేషీలో నిర్ణయాత్మక పాత్ర వహించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్‌కు చివరి దాకా వెన్నంటి ఉన్నారు. కాని ఇప్పుడు ఆయన వ్యవహార శైలిపై పలు రకాలుగా ఆరోపణలు వస్తున్నాయి. ఈ మూడు ప్రభుత్వాల పతనానికి సిఎంఒ అధికారుల వివాదాస్పద పాత్రనే పూర్తిగా కారణం కాకున్నా అనేక కారణాల్లో ఇదే బలమైన కారణమని వారు ఎన్నో సంఘటనలు ఉదహరిస్తూ చెబుతున్నారు. ఈ అనుభవాల ఫలితమో మరేమిటో గాని నాలుగో సారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టబోతున్న నారా చంద్రబాబు నాయుడు ఎంపిల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పరిపాలనకు కేంద్రమైన సిఎంఒలో బ్యూరోక్రాట్ల పాలన ఉండదని తానే అన్నీ ఇకపై చూస్తానని, వింటానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాననే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మారిన చంద్రబాబును చూస్తారని అంటున్నారు. నిజానికి ముఖ్యమంత్రులుగా ఉన్నవారు ప్రజల మనసెరిగి పాలన సాగించాలి. అధికారుల పాత్రెంతవరకు అన్నది నిర్దేశించుకోవాలి. లేకుంటే ప్రజల్లో అభాసు పాలు కావడమే గాకుండా ఓటమి చెందుతారని గుర్తించాలి.

## బయటపడుతున్న ధరణి అక్రమాలు

**హైదరాబాద్:** ధరణి పోర్టల్ చుట్టూ వివాదాలు సద్దు మణగలేదు. ధరణిని అడ్డం పెట్టుకుని చేసిన చేతివాటాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రభుత్వ భూములను కిందిస్థాయిలో అధికారులు కూడా అమ్మేసుకున్నారు. గ్రామాల్లో ధరణితో తాము నష్టపోతున్నామంటూ ఆందోళనల చెందుతున్న వారి సంక్య పెరుగుతున్నాయి.ధరణితో కెసిఆర్, ఆయన అనుచరులు భూములను కాజేసిన వ్యవహారం మెల్లగా బయటపడుతోంది. తాజాగా రాంగారెడ్డి శంషాబాద్‌లో ప్రభుత్వ భూములను కాజేసిన తీరు ఆవ్చర్యం కలిగిస్తోంది. అయితే ధరణి మొదలు పెట్టినప్పటి నుంచే వివాదాలు, రైతుల ఆత్మహత్యల బెదిరింపులు, పంచాయితీలు, కొట్లాటలు నడిచాయి. అక్రమాలను పట్టించుకోని కెసిఆర్.. ధరణిపై విమర్శలు చేసే వారిని బంగాళాఖాతంలో విసిరేయాలని కెసిఆర్ స్వయంగా పిలుపునిచ్చారు. ఆయన ఎన్నికల ప్రచారం అంతా ఇలాగే సాగింది. మొత్తంగా ధరణి పోర్టల్ వివాదం తెలంగాణలో పెను రాజకీయ ప్రకంపనలను రేపింది. కాంగ్రెస్ అధికారం చేపట్టాక కోదండరెడ్డి అధ్యక్షతన కమిటీ వేసింది. కమిటీ దీనిపై లోతుగా అధ్యయనం చేస్తోంది.

## మంత్రి పొన్నం ప్రభాకరా వసూల్ రాజా

### ఎమ్మెల్ఏ పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణ

**హుజురాబాద్:** రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ లారీ యజమానుల నుండి రోజుకు రూ. 50 లక్షల చొప్పున ఇప్పటికి రూ. 100 కోట్లు తీసుకున్నాడు. వే బిల్లులు లేకుండా అధిక లోడుతో బూడిద లారీలు వెళ్తున్నాయని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.రామగుండం ఎన్టీపీసీ నుండి హుజురాబాద్ మీదుగా ఖమ్మంకు ఎలాంటి వే బిల్లులు లేకుండా అధిక లోడుతో రోజుకు 300 బూడిద లారీలు వెళ్తున్నాయి. దీనికోసం రోజుకు రూ. 50 లక్షలు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వెళ్తున్నాయి. ఇలా ఇప్పటికే రూ. 100 కోట్లు వెళ్లాయి. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.

## నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

**హైదరాబాద్:**తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు సర్వం సిద్ధమైంది.. ఆదివారం జరగనున్న గ్రూప్ 1 పరీక్ష కోసం 897 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ కీలక ప్రకటన చేసింది. పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆర్‌టిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని.. రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేసి వెల్లడించారు.

గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆర్‌టిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అభ్యర్థులకు ఆదివారం రవాణాపరంగా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని 897 పరీక్షా కేంద్రాలకు బస్సులను నడపాలని క్షేత్రస్థాయి ఆర్టీసీ అధికారులకు ఇప్పటికే

సంస్థ యాజమాన్యం ఆదేశాల్విడం జరిగిందని సజ్జనార్ తెలిపారు.

# మీడియా దిగ్గజం రామోజీ కన్నుమూత



హైదరాబాద్: తెలుగు పత్రికా రంగంలో విప్లవం సృష్టించిన అక్షరం రాలిపోయింది. అనంతలోకాలకు ఎగిపోయింది. మహోన్నత పత్రికా సామ్రాజ్యాన్ని ప్రజలకు అందించిన రామోజీరావు అనంతలోకాలు వెళ్లిపోయారు. శనివారం తెల్లావారు జామున రామోజీరావు అస్తమయం చెందారు.

శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయనను నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తరలించారు. 1936, నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. చిననాటినుంచే విలక్షణ, సృజనాత్మకత కలిగిన ఆయన.. ఈనాడు దినపత్రికను ప్రారంభించి సంచలనం సృష్టించారు. 1974, ఆగస్టు 10న విశాఖపట్టణంలో ఈనాడును ప్రారంభించారు. అనంతరం సితార సినీ పత్రిక, ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించారు. సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా సకల వసతులు కల్పించారు. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం వ్యక్తం చెబుతున్నారు. రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. తెలుగు జర్నలిజానికి

విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించారని గుర్తుచేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

జారీచేశారు. సీడబ్ల్యూసీ సమావేశంలో కోసం రేవంత్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. అంత్యక్రియల

ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ఆదేశాలు జారీచేశారు. ఇదిలావుంటే ఫిలిం సిటీకి తరలివచ్చిన ప్రముఖ నేతలు రామోజీ భౌతిక కాయం

వద్ద నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

# నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు

**హైదరాబాద్:** నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. హై లెవల్ ఎక్స్ పర్ట్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన కీలకమైన ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్‌కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం నీట్ ఎగ్జామ్‌లో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనితో తోడు ఈ సారి చాలా మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్‌లో (?4, -1) మార్కింగ్ విధానం ఉంటుంది. ఈ లెక్కన 718, 719 మార్కులు రావటమన్నది సాధ్యమయ్యే పనికాదన్నారు. దీని గురించి ప్రశ్నిస్తే 'గ్రేస్ మార్కులు' ఇచ్చామని చెబుతున్నారు. కొంతమంది విద్యార్థులకు ఏకంగా 100 వరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రేస్ మార్కుల కోసం ఏ విధానం అవలంభించారన్నది చెప్పకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. నీట్ ఫలితాలను ప్రిపోన్ చేసి ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగా విడుదల చేయటం కూడా ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. అయితే నీట్ ఎగ్జామ్ విషయంలో బీఆర్ఎస్ తరపున పలు పశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కేటీఆర్ కేంద్రం ముందుంచారు. గత 5 ఏళ్లలో తెలంగాణ నుంచి ఏ విద్యార్థి కూడా నీట్‌లో టాప్ 5 ర్యాకింగ్‌లో లేరు. దీనికి కచ్చితంగా నీట్ ఎగ్జామ్‌లో జరుగుతున్న అక్రమాలే కారణమని మేము నమ్ముతున్నాం.గ్రేస్ మార్కుల కేటాయింపు కోసం అనుసరించిన విధానాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక ప్రామాణిక పద్ధతిలో ప్రతి విద్యార్థికి మేలు చేసేలా ఈ విధానం ఉండాలని బీఆర్ఎస్ కోరుతుంది. కానీ 1500 మంది విద్యార్థుల గ్రూప్‌కు మాత్రమే మేలు చేసే విధంగా గ్రేస్ మార్కులు కలిపారు. అది సరైన విధానం కాదు. ఈ మొత్తం వ్యవహారంపై హై లైవల్ ఎక్స్‌పర్ట్ కమిటీతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. నీట్ ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలు, అక్రమాలను బయటపెట్టి అన్యాయం జరిగిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలి. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రయోజనాల తాకట్టు

**ఆదిత్యనాథ్ దాస్‌ను వెంలనే తొలగించాలి**

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్**



**హైదరాబాద్:**తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు పదవి నుంచి ఆదిత్యానాథ్ దాస్‌ను తొలగించాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదిత్యానాథ్ దాస్ నియామకం తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశిస్తున్నాడు.. శిష్యుడు రేవంత్ పాటిస్తున్నాడని తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ముందే తెలంగాణపై చంద్రబాబు పెత్తనం మొదలైందనడానికి ఈ నియామకమే నిదర్శనం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసిన తెలంగాణకు రుణపడి ఉంటాడా? పదవిని లాగేస్తారన్న భయంతో చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటాడా? నాడు జలయజ్ఞం ప్రాజెక్టుల నుండి నిన్న పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేసి పనులు ఆపిన వ్యవహారంలో ఆదిత్యాదాస్‌ది కీలకపాత్రని అన్నారు. ఏపీ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తికి తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు పదవి ఎందుకు కట్టబెట్టారో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల వ్యతిరేకిగా ముద్రపడ్డ వ్యక్తిని ఏ ప్రయోజనాల కోసం ఈ పదవిలో కూర్చోబెట్టారని నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యక్తిగతంగా ఒక ప్రభుత్వ అధికారిగా ఆయన పట్ల మాకు ఎలాంటి వ్యతిరేకత లేదు. కానీ ఆంధ్రకు కృష్ణా ప్రాజెక్టుల నుండి నీటిని తరలించడంలో ఆయనది కీలకపాత్ర. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి గత పదేళ్లుగా ఆయన ఏపీ తరపున కొట్లాడిన వ్యక్తి ఆయన తెలంగాణకు న్యాయం చేస్తాడా? కేఆర్ఎంబీలో తెలంగాణ వాదనను తొక్కిపెట్టి ప్రాజెక్టుల మీద హక్కులు కోల్పోయేలా చేసిన వ్యక్తిని నియమించడం వెనక కాంగ్రెస్ ఆలోచన ఏంటి..? పోతిరెడ్డిపాడు, దుమ్ముగూడెం, రాయలసీమ ఎత్తిపోతల పథకాలతో తెలంగాణ నీటిని తరలించడంలోనూ ఆదిత్యాదాస్‌దే కీలకపాత్ర.. అలాంటి వ్యక్తి తెలంగాణ ప్రయోజనాల కోసం కృషిచేస్తాడా? తెలంగాణ ప్రాజెక్టులు, జల వనరుల మీద అపారమైన అనుభవం, అవగాహన ఉన్న ఎందరో జల నిపుణులు ఉన్నారు వారిని పక్కనపెట్టి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తిని ఎంచుకోవడం వెనక కారణాలేంటి..? కాంగ్రెస్ పాలనలో పాలమూరు మరోసారి ఎడారి అయ్యేలా ఉంది అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# చేప ప్రసాదం పంపిణీలో విషాదం

**సొమ్మసిల్లి పడిపోయిన వ్యక్తి మృతి**

**నిజామాబాద్‌కు చెందిన వ్యక్తిగా గుర్తింపు**

**హైదరాబాద్:** చేప ప్రసాదం పంపిణీలో విషాదం చోటుచేసుకుంది. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం క్యూ లైన్ నిలబడ్డ వ్యక్తి సొమ్మసిల్లి కిందికి పడిపోవడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గంటల వ్యవధిలోనే ఆ వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి నిజామాబాద్ జిల్లావాసిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతిని కుటుంబ సభ్యులకు ఈ ఘటనపై సమాచారం ఇచ్చేందుకు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. నాంపల్లిలో నిన్న సాయంత్రం నుంచే చేప మందు కోసం నాంపల్లి ఎగ్జిబిషనల్ కు పెద్ద సంఖ్యలో పలుప్రాంతాలనుంచి ప్రజలు తరలి వచ్చారు. టోకన్ల కోసం క్యూ లైన్లో నిలబ్బారు. అయితే చేప ప్రసాదం కోసం క్యూ లైన్ లో నిలబడిన వ్యక్తి ఒక్కసారిగా కిందికి పడిపోవడంతో అక్కడున్న వారు తట్టి లేపిన ఆ వ్యక్తిలో చలనం లేకపోవడంతో స్థానికులు అక్కడే వున్న పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడకు చేరుకున్న మహిళా పోలీసు స్పృహతప్పిన వ్యక్తిపై నీళ్లు చెల్లింది. వ్యక్తి స్పందించ లేదు. సీపీఆర్ చేసిన ఫలితం కనిపించకపోవడంతో అంబులెన్స్ ను పిలిపించారు. వెంటనే అక్కడి నుంచి కేర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. అయితే సొమ్మసిల్లి పడిపోయిన వ్యక్తితో ఎవరు వచ్చారు? నిజామాబాద్ నుంచి ఆ వ్యక్తి ఒక్కడే వచ్చాడా? అనే దానిపై ఆరా తీస్తున్నారు. అయితే చేప మందుతో ఆస్తమా లేకుండా చేసుకుందామని వచ్చిన వ్యక్తి కానరాని లోకానికి వెళ్లిపోయాడు అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు నిలబెట్టుకునేందుకు వస్తే.. వ్యక్తే మృత్యువాత పడ్డాడని కన్నీరుమున్నీరయ్యారు. వ్యక్తి మృతితో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరికైనా ఆరోగ్యం బాగాలేదనిపిస్తే వారు నిలబడిన చోటే సేదతీరాలని తెలిపారు. క్యూ లైన్ ల్లో నిలబడివారు జాగ్రత్తగా వుండాలని కోరారు. అయితే హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం ఇవాళ, రేపు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే.

# మహా నీయుడు రామోజీ రావు

నారాయణపేట టౌన్, జూన్ 08 మనసాక్షి :-

జిల్లా కేంద్రంలో శనివారం స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు ఓం ప్రకాష్ ముదిరాజ్, ఎస్పీ బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారు మాట్లాడుతూ మార్గదర్శి చిట్ఫండ్ తో తన ప్రస్థానాన్ని ప్రారంభించి మీడియా సినిమా దినపత్రిక ప్రియా ఫుడ్స్ ఈనాడు టెలివిజన్ ఉషాకిరణ్ మూవీస్ సంస్థలను స్థాపించారు.
భారతీయ కళలకు జీవంపోసేందుకు భారత దేశంలోనే అతిపెద్ద రామోజీ ఫిలిమ్ సిటీని హైదరాబాద్ లో నెలకొల్పి తెలుగోడి ఘన కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహా నీయుడు రామోజీ రావ్ అని ఎన్నో సామాజిక,సాం స్కృతిక, రాజకీయా కార్యక్రమలను మారుముల ప్రాంతాల ప్రజలకు అందించాలనే తపనతో పాడుతా తియ్యగా స్వరాభి షేకం లాంటి కార్యక్రమలకు శ్రీకారం చుట్టి ఎందరో కళాకారులను ప్రోత్సహిస్తూ ఉపాధి కల్పిస్తూన్న గొప్ప వ్యక్తి రామోజీ రావ్ అని ఆయన మరణం యావత్ భారత దేశానికే తీరని లోటని అన్నారు. ఇకార్యక్రమంలో గోపాల్ యాదవ్, యాబన్న చౌదరి , భీమన్న, భోజప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## స్వామి వివేకానందుని విగ్రహ భూమి పూజ కార్యక్రమం

కుల్కచర్ల,జూన్ 08,మన సాక్షి:



స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు ప్రహ్లాద రావు అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలో బిజెపి పరిగి నియోజకవర్గ ఇన్చార్జి బూనేటి మారుతి కిరణ్ మరియు భాజపా సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ మహనీయుడు స్వామి వివేకానందుని ఒక్క అడుగుజాడల్లో నడవాలని, జ్ఞానం అనంతమైన దాని ప్రతి యువకులు ఆదర్శంగా తీసుకొని రాబోవు తరానికి వివేకానందుని యొక్క సేవలు, గుణాన్ని, దేశం పట్ల అంకితభావం న్ని నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు కాటన్ పల్లి అంజయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గిరి గంటి కేశవులు, మాజీ సర్పంచ్ జానకిరామ్, కమ్మరి మోనాచారి, బుచ్చన్న , జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మైపాల్, ఆంజనేయులు, జాజుల అనిల్, విజయేందర్ పటేల్, వెంకటయ్య, నర్సింలు, రాతికింది రాజు, మండల ప్రధాన కార్యదర్శి హన్మంతు, వెంకటేష్, స్థానిక గ్రామస్తులు పూజారి విజయకుమార్, పోమాల అనంతయ్య, మల్లేశం, కాకి బిచ్చయ్య, ఉప్పు శివకుమార్, ప్రభాకర్, అమర్, సదానంద్, ముసలి బాబు, పులింగ గోపాల్, గుండా శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆపద్బాంధవుడికి డాక్టరేట్ అవార్డు....

రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, జూన్ 08: మనసాక్షి :




ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలిచి వారికి కరోనా లాంటి కష్ట కాలంలో దగ్గరుండి వైద్య సేవలు అందించి ఆపద్బాంధవుడిగా పేరు తెచ్చుకున్న ఉడుతల జగన్ గౌడ్ కు డాక్టరేట్ బిరుదు దక్కింది. ప్రజా ఆరోగ్య బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు ఉడుతల జగన్ గౌడ్ రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామస్తుడు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన పేద ప్రజలు వైద్యం కోసం ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి పేద ప్రజల వైద్యుల వైద్య సేవల కోసం వారి పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటం చేసి మెరుగైన వైద్య సేవలు అందించడంతో జగన్ గౌడ్ కి ఆపద్బాంధవుడుగా పేరు వచ్చింది. ఆపద్బాంధవుడు గా ఉన్న అడ్వకేట్ ఉడుతల జగన్ కు శనివారం హర్యానా రాష్ట్రంలో యు ఎస్ ఏ వాషింగ్టన్ డిజిటల్ యూనివర్సిటీ వారు ఏర్పాటు చేసిన డాక్టరేట్ లెజెండ్ కార్యక్రమంలో జగన్ గౌడ్ కు సోషల్ వర్క్ డాక్టరేట్ అవార్డు పట్టాను అందజేశారు.
ఈ గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్న జగన్ గౌడ్ జీవితంలో గొప్ప అవకాశం అని సన్నిహితులు, అభిమానులు, జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నిసంవత్సరాల నుంచి ప్రైవేట్, ప్రభుత్వ హాస్పిటళ్ల లో వైద్య సేవలు పొందుతున్న పేద ప్రజలకి తన అసోసియేషన్ ద్వారా కరోన కాలంలో ఎంతో మందికి అండగా ఉండి ఆపదలో అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా వారికి తన వంతు సేవలు అందించి ఆపద్బాంధవుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పట్టా అందుకున్న జగన్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ డాక్టరేట్ అవార్డు రావడం తన జీవితంలో పడ్డ కష్టానికి ఫలితం దక్కిందని, నన్ను ఈరోజు ఈ స్థాయికి తెచ్చిన తన తల్లిదండ్రులు అండాలు, నర్సింహాలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. తనను ఈ స్థాయిలో కష్ట పడేలా వెన్నంటే ఉంటూ సపోర్ట్ చేసిన నా భార్య సౌజన్య, కుటుంబ సభ్యులు, మిత్రులు, అప్పారెడ్డిపల్లి గ్రామ ప్రజలు , శ్రేయోభిలాషులకు జగన్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## లోక్ అదాలత్‌లో 473 కేసులు పరిష్కారం

కంగ్టి, జూన్ 08, మన సాక్షి :-



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీధర్ మంథాని పెండింగ్‌లో ఉన్న కేసులు పరిశీలించారు. పోలీసులు, అడ్వకేట్లు కక్షిదారుల రాజీతో వివిధ రకాల కోర్టు పెండింగ్ కేసులు మొత్తం 473 పరిష్కారం అయినట్లు జడ్జి తెలిపారు.
ఇందులో బ్యాంకుకు సంబంధించి కేసులో రూ. 8.06 లక్షలు రికవరీ ఆయినట్లు చెప్పారు. కోర్టు సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 2064 కేసులు పరిష్కారం

-రాజీయే రాజమార్గము

ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.ప్రియాంక

గజ్వేల్,జూన్08,మనసాక్షి



గజ్వేల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 2064 కేసులు పరిష్కారం జరిగినవని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, ప్రిన్సిపల్ ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు.ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని,లోక్అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు.లోక్ అదాలత్ లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు.లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు.క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడుచేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసు,రవాణా, ఇన్సూరెన్స్,బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు.లోక్అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్.పాండరి,న్యాయవాదులు,జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి,యామిని కోర్టు సిబ్బంది,పోలీసు సిబ్బంది,వివిద బ్యాంకు సిబ్బంది తదీతరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి

కంగ్టి జూన్ 08, మన సాక్షి :-



కర్ణాటక రాష్ట్రంలోని పెద్ద వడగవ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. వివరాలు సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామానికి చెందిన కటికే తోసిఫ్ (20) శనివారం బీదర్ నుంచి బైక్ పై తడ్కల్ కు వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టింది. దీంతో తోసిఫ్ (20) అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సన్నూర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.తోసీఫ్ మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అల్లుకున్నాయి. ఆదివారం మధ్యాహ్నం తడ్కల్ లో అంతక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు.



## సైడ్ డ్రైనేజీ లో మట్టి పుడిక తొలగించాలని విజ్ఞప్తి

మణుగూరు, జూన్ 8, మనసాక్షి ,

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న సైడ్ డ్రైనేజీ మరియు పాత ఆంధ్ర బ్యాంకు పక్కనే ఉన్న సైడ్ డ్రైనేజీ లో ఉన్న చెత్తను రానున్న వర్షాల దృష్ట్యా తొలగించాలని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి కోరారు. ఈ మేరకు శనివారం మణుగూరు సింగరేణి SO2 జిమ్ శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేశారు. రానున్న వర్షాకాలంలో భగత్ సింగ్ నగర్, సుందరయ్య నగర్, బాలాజీ నగర్ మొదలైన వార్డు లో ఉన్న ఇల్లులు నీటిలో మునిగే అవకాశం ఉందని, గతంలో 2020 సంవత్సరం ఇది విధంగా నీటి మునిగే ప్రజలు ఇబ్బంది పడ్డారు దాన్ని దృష్టిలో ఉంచుకుని సింగరేణి అధికారులు తక్షణమే స్పందించి సైడ్ డ్రైనేజీ పుడిక తీసే లా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను...

## రామోజీకి నిర్మలా సీతరామన్ నివాళి

**హైదరాబాద్:** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు పార్థీవదేహానికి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ నివాళులు అర్పించారు. న్యూఢిల్లీ నుంచి వచ్చిన నిర్మలా సీతారామన్ హైదరాబాద్ లో రామోజీ ఫిల్మ్ సిటీకి చేరుకున్నారు. అక్కడ రామోజీరావు పార్థీవదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఆమె నివాళు లర్పించారు. ప్రధానిగా మరోసారి ప్రమాణం చేయనున్న నరేంద్ర మోదీ సందేశాన్ని రామోజీరావు కుటుంబ సభ్యులకు నిర్మలా సీతారామన్ చేరవేశారు. రెండు రోజుల కిందటే మోదీ ఫోన్ చేసి రామోజీరావు ఆరోగ్యంపై ఆరా తీసినట్లు తెలిపారు. కానీ అంతలోనే విషాదం చోటుచేసుకుందని నిర్మలా సీతారామన్ అన్నారు. రామోజీరావు మరణం తెలుగు ప్రజలతో పాటు జర్నలిజం రంగానికి తీరని లోటు అన్నారు. పలు రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ సందేశాన్ని చేరడానికి తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. రామోజీరావు జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. సినిమా రంగంలోనూ నిర్మాతగా ఎన్నో సందేశాత్మక సినిమాలు తీసి తనదైన మార్క్ చూపించారని పలు రంగాల్లో రామోజీరావు సేవల్ని గుర్తుచేశారు. ÷ూమోజీరావు మృతి తెలుగు వారికి మాత్రమే కాదు, దేశంలోని మీడియాకు, చిత్రపరిశ్రమకు తీరని లోటు అన్నారు. రామోజీరావు మరణంపై నరేంద్ర మోదీ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారని నిర్మలమ్మ చెప్పారు. కుటుంబసభ్యులను కలిసి పరామర్శించాలని, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలపాలని నరేంద్ర మోదీ ఇచ్చిన సందేశాన్ని రామోజీరావు ఫ్యామిలీకి అందించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున తాను ఇక్కడికి వచ్చానని, రామోజీ కుటుంబసభ్యులను పరామర్శించాలని మోదీ తనను ఇక్కడికి పంపించారని చెప్పారు.

## కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా సోనియా

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఆ పార్టీ మాజీ అధ్యక్షురాలు, రాజ్యసభ
ఎంపీ సోనియా గాంధీ ఎంపికయ్యారు. శనివారం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని జరిగింది. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, శశి థరూర్, అజయ్ మాకెన్, కార్తీ చిదంబరం, పంజాబ్ మాజీ సీఎం చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు పార్టీ నేతలు హాజరయ్యారు.
ఈ సందర్భంగా పార్టీ ఛైర్‌పర్సన్‌గా సోనియా గాంధీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదట ఆమె పేరును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ తర్వాత నేతలు గౌరవ్ గొగోయ్, తారిఖ్ అన్వర్, కె సుధాకరన్ ప్రతిపాదించగా.. ఎంపీలు సమర్థించి తీర్మానం చేశారు. కాగా, ఈరోజు ఉదయం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ గాంధీని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. త్వరలో అధికారికంగా వెల్లడించనున్నట్లు కేసీ వేణుగోపాల్ వెల్లడించారు.

## శేరిలింగంపల్లి లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు

### పట్టించుకోని టౌన్‌ప్లానీంగ్, జీహెచ్‌ఎంసీ అధికారులు

శేరిలింగంపల్లి, (జూన్ 08)మన సాక్షి

అడ్డూఅదుపూ లేకుండా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై సర్కిల్ 20 శేరిలింగంపల్లి పరిధిలోని గచ్చిబౌలి, కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్‌లలొఅడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై అక్రమ షెడ్డు నిర్మాణాలపై ??వాసులు ఆందోళనకు దిగారు. అనేక ఫిర్యాదులు ఉన్నప్పటికీ
ఈ అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతుండగా, జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులు జరుగుతున్న కార్యకలాపాలపై దృష్టి సారించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్న అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడడమే కాదు
నివాసితులకు ముఖ్యమైన భద్రతా ప్రమాదాలు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడంలో విఫలమవడంతో బాధిత వర్గాల్లో నిరాశ నెలకొంది.
ఈ నిర్లక్ష్యం గురించి ప్రశ్నించగా, కాగితాలపై నిబంధనలు ఉన్నప్పటికీ, ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని ఒక అధికారి వ్యాఖ్యానించినట్లు తెలిసింది. సర్కిల్ 20 టౌన్ ప్లానింగ్ అధికారుల ఈ వైఫల్యం జీహెచ్ఎంసీ మరియు మొత్తం ప్రభుత్వం యొక్క ప్రతిష్టపై పేలవంగా ప్రతిబింబిస్తుంది, సమస్యను పరిష్కరించడానికి మరియు నియంత్రణ ప్రమాణాలను నిలబెట్టడానికి తక్షణ జోక్యం యొక్క అవసరాన్ని హైలైట్ చేస్తుంది

## వాహనాలను దొంగిలించే ముఠాను పట్టుకున్న పోలీసులు

### మూడు ఆటోలు, ఒక కారు మరియు ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం.



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 8, మనసాక్షి,

ఈ రోజు ఉదయం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో వాహన తనిఖీల నిర్వహణలో భాగంగా అన్ని వాహనాలను క్షుణ్ణంగా చెక్ చేస్తుండగా ఒక కారు అనుమానాస్పదంగా కనిపించడంతో అందులో ఉన్నవారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందని సిఐ కరుణాకర్ తెలిపారు.కారులో ఉన్న ఏడుగురు వ్యక్తులను విచారించగా వీరు దొంగతనాలు చేస్తుంటారని తేలింది.ఈ ముఠాలో వి.ఎం బంజరు,పెనుబల్లికి చెందిన గోపి,శ్రీను అను వ్యక్తులు విద్యానగర్ కాలనీ,చుంచుపల్లిలో నివాసం ఉంటున్నారు.వి.ఎం బంజరకు చెందిన ముత్తారావు,శివరాం,కొటయ్య,గద్దల శివ,లక్మణరావులతో ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం,పాల్వంచ,కొత్తగూడెంలో ఇళ్ల ముందు ఉన్న ఆటోలను,బైకులను, %శ్రీ%కార్లను దొంగిలించి అమ్ముకుని వచ్చిన సొమ్మును అందరూ పంచుకునేవారు.ఇలా కొత్తగూడెంకు చెందిన ఒక ఆటోను అమ్మేందుకు వచ్చి పట్టుబడినట్లు తెలిపారు.వీళ్ళు అందరూ కార్లలో తిరుగుతూ దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నారని అన్నారు.వీరందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ నకు తరలించినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.పట్టుబడిన వీరివద్ద నుండి ఒక కారు,మూడు ఆటోలు,ఒక బైకును స్వాదీనం చేసుకోవడమైనదని వెల్లడించారు.

## డీకే అరుణకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలి.

నారాయణపేట టౌన్, జూన్ 08 మన సాక్షి :-



కేంద్ర మంత్రివర్గంలో పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు చోటు కల్పించాలనీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది జిల్లా బిజెపి అధికార ప్రతినిధి జి.రఘువీర్ యాదవ్ ఒక శనివారం ప్రకటనలో బిజెపి కేంద్ర నాయకత్వాన్ని కోరారు. రేపు సాయంత్రం ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏర్పాటు చేయబోతున్న కేంద్ర మంత్రివర్గంలో పాలమూరు లోక సభ సభ్యురాలు డికె అరుణమ్మ కు చోటు కల్పించాలన్నారు.డి కే.అరుణ మంత్రి పదవికి అన్ని విధాల అర్హురాలని అన్నారు. పాలమూరు ఓటర్లు మొక్కుసూటిగా ముఖ్యమంత్రిని తిరస్కరించి భారత ప్రధాని నరేంద్ర మోడీకి జోడిగా బిజెపి ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మహిళా అభ్యర్థిగా డి కె అరుణమ్మ అభ్యర్థిత్వని బలపరిచి ఎంపిగా గెలిపించారని అన్నారు. అంతే కాకుండా గతంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని,మహిళా కోటా కింద మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.మంత్రి పదవి ఇస్తే పాలమూరు అభివృద్ధి చెందడంతో పాటు బిజెపి మరింత బలపడుతుందని అన్నారు.అరుణమ్మ ను ఎంపిగా గెలిపించిన పాలమూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు

**- మైనార్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఎండి జనిమియా**

**మాడుగులపల్లి: జూన్ 08,మన సాక్షి:**



ఈనాడు సంస్థల అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు మరణం పత్రికా,మీడియా రంగానికి తీరని లోటు అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నల్గొండ పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండిజానిమీయా శనివారం ప్రకటనలో తెలిపారు తెలుగు జర్నలిజానికి పారిశ్రామిక రంగానికి సంబంధించిన ఘనత ఆయనకే దక్కుతుందని పత్రికా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదన్నారు ఈనాడు సంస్థలలో దేశవ్యాప్తంగా పత్రికా రంగాలలో ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ప్రపంచవ్యాప్తంగా పత్రిక రంగంలో కాకుండా వ్యాపార రంగంలో కూడా విలువలతో కూడిన సేవలు అందించారని తెలిపారు తెలుగుజాతికి జర్నలిజంలో ఒక శిఖరం నేలకొరిగిందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# బదిలీలు పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించడం పట్ల హర్షం

**- పిఆర్ టియు తెలంగాణ**

**నల్లగొండ, జూన్ 08,మన సాక్షి:**



ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నటువంటి ప్రమోషన్లు బదిలీలకు సంబంధించినటువంటి ప్రక్రియను ప్రభుత్వము ప్రారంభించడం శుక్రవారం షెడ్యూల్ రిలీజ్ చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి పిఆర్టియు తెలంగాణ శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ తెలిపారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి అనేక రకాల ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన ఉందని హామీలు నెరవేరుస్తుందన్నారు. ముందుగా ముఖ్యంగా సిపిఎస్ రద్దు 317 బాధ్యులకు న్యాయం చేయడం అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి డిఏలు పలు రకాల పెండింగ్ బిల్స్ కోసం కూడా ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కంప్లీట్ కావస్తుంది కాబట్టి ఈ సమస్యలని పరిష్కరించాలని కోరారు. ఈ కౌన్సిలింగ్ జరుగుతున్నటువంటి ఈ 20 రోజులు ఎల్లవేళలా జిల్లా ఉపాధ్యాయులకు జిల్లా శాఖ పక్షాన అందుబాటులో ఉండి జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని వాళ్లకు ఎటువంటి చిన్న లోటు జరగకుండా అన్యాయం జరగకుండా పి ఆర్ టి యు తెలంగాణ పక్షాన ఉపాధ్యాయులకు అండగా ఉంటామని తెలియజేసారు. ఈ సమావేశంలో టిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ .జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంకిన రామచంద్రారెడ్డి .బత్తిని భాస్కర్ గౌడ్ .ఆర్థిక శాఖ కార్యదర్శి అద్దంకి సునీల్ కుమార్ .రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చ నగోని యాదయ్య గౌడ్. రేచర్ల శరత్ . కేశ బోయిన గోపాల్ .పొదిలి యాదగిరి. డి లక్ష్మీనారాయణ. సముద్రాల నారాయణ. మిర్యాల మురళి. తదితరులు పాల్గొన్నారు.

# నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకి విశాఖ ట్రస్ట్ తరపున బహుకరణ

**పెద్ద పల్లి ధర్మారం జూన్ 8 మన సాక్షి ప్రతినిధి .**



ధర్మారం మండలంలోని నంది మేడారం .జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు బార్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు కోర్టుకు హాజరయ్యే కక్షి దారుల సౌకర్యం కోసం నేడు విశాఖ ట్రస్ట్ ద్వారా 30 బెంచీలు కోర్టుకి బహుకరించడం జరిగింది. విశాఖ ట్రస్ట్ ధర్మారం మండలం కోఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ సభ్యులు ఎండి ఆఫీస్ నేడు నంది మేడారం కోర్టు వద్ద .బార్ అసోసియేషన్ సభ్యులకు బెంచీలు అందజేశారు .ఈ సందర్భంగా భారసోసియేషన్ అధ్యక్షుడు నారా అశోక్ రెడ్డి మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షి దారుల సౌకర్యం కోసం బార్ అసోసియేషన్ తరపున 15 రోజుల క్రితం విశాఖ ట్రస్ట్ చైర్మన్ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి నేడు వారి ప్రతినిధులు ద్వారా 30 బెంచీలు బహూకరించడం జరిగింది ఈ సందర్భంగా వారు వివేక్ వెంకటస్వామి గారికి. కృతజ్ఞతలు తెలిపారు అనంతరం విశాఖ ట్రస్ట్ ధర్మారం కోఆర్డినేటర్ కార్డు సూర్యనారాయణ మాట్లాడుతూ .వివేక్ వెంకట స్వామి గారి విశాఖ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నారని నంది మేడారం జూనియర్ సేవిల్ జడ్జి కోర్టుకు కి ఇంకా ఎలాంటి సదుపాయాలు కావాలన్నా వివేక్ గారి దృష్టికి తీసుకువెళ్లి సమకృతామని తెలిపారు.

# రాజిమార్గంతో ఎలాంటి కేసులైనా పరిష్కరించుకోవచ్చు

**జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫీ.**

**నారాయణపేట టౌన్, జూన్ 08 మనసాక్షి :-**






జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా కోర్టు ఆవరణలోలోక్ అదాలత్ కు వచ్చిన వివిధ రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. ప్రజలు తమకు అండగా నిలిచి సహకరించాలని కోరారు. కాగా శనివారం నాటి లోక్ అదాలత్ లో నారాయణపేట జిల్లా కోర్టు పరిధిలో 5021 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్క రించామన్నారు. జిల్లాలో 12 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల (కోస్గి, నారాయణపేట) పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశార నీ కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ 12, 15790/-ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇరువురు అవగాహనతో కేసులను రాజీ చేసుకుని సంతోషంగా ఉండాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ మాట్లాడుతూ.. లోక్ అదాలత్ మంచి అవకాశమని లోక్ అదాలత్ లో ఇద్దరూ గెలుస్తారని తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి రెండు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని వారి కేసులను ఉచితంగా వాదించడానికి న్యాయవాదులను నియమిస్తుందని, అలాగే లోక్ అదాలత్ కేసుల సమస్యల కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత..!

**మొద్దు నిద్రలో సంబంధిత అధికారులు**

**కమిషన్ ఏమైనా ఇస్తున్నారా..?**

**పేదల ఆకలి తీర్చండి సర్కారు.**

**దుబ్బాక, జూన్ 8, మనసాక్షి :**






అక్రమంగా గూడ్స్ కంటైనర్ వాహనంలో తరలిస్తున్న 136 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని దుబ్బాక పోలీసులు పట్టుకున్న ఘటన మండలంలోని తిమ్మాపూర్ సమీపంలోని మర్రిగుంట గ్రామ శివారులో శుక్రవారం రాత్రి 11 గంటలకు చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామానికి చెందిన పర్వతం నరేష్ అనే వ్యక్తి గూడ్స్ కంటైనర్ వాహనంలో 136 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తీసుకొని, సిద్దిపేట నుంచి మెదక్ వైపు వెళ్తుండగా మర్రికుంట శివారులో వాహనం డివైడర్ను ఢీకొనడంతో, వాహనం పక్కకొరిగిపోయింది. వెంటనే జరిగిన ఘటనను కంటైనర్ ఓనర్ జిల్లెల్ల గ్రామానికి చెందిన రాజుకు ఫోన్ చేసి తెలపడంతో, ఆయన మరో కంటైనర్ వాహనాన్ని తీసుకువచ్చి, ఒరిగిపోయిన వాహనంలో ఉన్న 136 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మరొక వాహనంలోకి లోడ్ చేస్తుండగా, సమాచారం అందుకున్న దుబ్బాక పోలీసులు అక్కడికి చేరుకొని, అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని డ్రైవర్, ఓనర్ తో సహా వాహనాన్ని దుబ్బాక పోలీస్ స్టేషన్కు తరలించారు. శనివారం జిల్లా సివిల్ సప్లై విభాగానికి చెందిన అధికారి రాజిరెడ్డికి 136 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు అప్పగించారు. జిల్లా సివిల్ సప్లై అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాహన డ్రైవర్ నరేష్ వాహన యజమాని రాజు పై కేసు నమోదు చేయడంతో పాటు రెండు గూడ్స్ కంటైనర్ వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

– అధికారుల అండదండలతోనే తరలిస్తున్నట్లు తెలుస్తోంది

దుబ్బాక నియోజకవర్గం లోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం అందిస్తున్న ఉచిత బియ్యం కొంతమంది అమ్ముకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రతిరోజు దుబ్బాక నియోజకవర్గం నుండి టన్నుల బియ్యం సరఫరా అవుతున్న పౌరసరఫరాల శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తిన ఎత్తు వస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి పేదలకు ఇచ్చే బియ్యాన్ని తినాలని అంటున్నారు.

# కోడంగల్ లో ఘనంగా మల్లన్న విజయోత్సవ సంబరాలు

**కోడంగల్ జూన్ 08 మన సాక్షి.**



కొడంగల్ నియోజకవర్గం కోడంగల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న విజయం సాధించినందుకు కాంగ్రెస్ పార్టీ తరపున టిపిసిసి యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రెటరీ కృష్ణంరాజు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న నిరంతరము ప్రజా సమస్యల పైన పోరాడుతూ క్యూ న్యూస్ ద్వారా ప్రజా సమస్యలను వెలికి తీశారు అని కాంగ్రెస్ పార్టీ తరపున ఏమ్మెల్సీగ విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలియచేశారు.రానున్న రోజుల్లో ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరినారు.ఈ కార్యక్రమంలో కృష్ణంరాజుతో పాటు కోడంగల్ క్యూ న్యూస్ రిపోర్టర్ గోవర్ధన్ చారి,బంటు బాలు బోక్కీ అనిల్,ఈడగి గోపాల్.హెచ్ అంజి తీన్మార్ మల్లన్న అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు...!

**పట్టించుకోని అధికారులు**



**మందమర్రి రూరల్ జూన్ 7 మనస్సాక్షి.**

మండలంలోని సారంగపల్లి ఆదిల్పేట్ గ్రామ శివారులలో లోని వ్యవసాయ భూములలో రైస్ మిల్లుల నిర్మాణాల చేపట్ట డం జరిగింది. వ్యవసాయ భూములలో రైస్ మిల్ నిర్మాణాలు చేపట్టాలంటే ముందుగా కమర్షియల్ ప్రాపర్టీగా మార్చుకోవాలి అలాగే నో అబ్జెక్షన్ పొల్యూషన్ బోర్డ్ గ్రామపంచాయతీల అనుమతులు తీసుకున్న తర్వాత నిర్మాణాలు చేపట్టాలి కానీ అలాకాకుండా ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వారు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది .అందుకు కారణం అధికారుల నిర్లక్ష్యం పట్టింపు లేని తనం కారణంగా ఎవరికి ఇష్టమొచ్చి నట్లు వారునిర్మాణాలు చేపట్టుకుంటున్నారు. పైగా ఊరుకు దగ్గరలోనే రైస్ మిల్లుల నిర్మాణం చేపట్టడం వల్ల రానున్న కాలంలో విపరీతమైన దుమ్ము ధూళి గ్రామాలపై పడుతుందని గ్రామస్తులు వ్యవసాయ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలను ఆపివేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# అక్షర యోధుడు అస్తమయం

**కూకట్ పల్లి, జూన్ 8 (మన సాక్షి ):**




ఈనాడు గ్రూప్స్ అధినేత పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు స్వర్గస్తులైన సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ తరపున కె పి హెచ్ బి టెంపుల్ బస్టాండ్ వద్ద గాలి బాలాజీ ఘన నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ పారిశ్రామిక దిగ్గజం మీడియా రంగం లో అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించి లక్షలాది మందికి ప్రత్యక్షం గా కానీ పరోక్షంగా గానీ ఉపాధి కల్పించిన దర్శనికుడు రామోజీరావు ఆని ఆయన కీర్తి కి మరణం లేదని టి.పి సి.సి కొ ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ కొనియాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో కె పి హెచ్ బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, అరవిందరెడ్డి, కె. రామారావు,ముఖ్దూమ్, రాజేష్ గౌడ్, అట్లూరి దీపక్, సంధ్య రాణి, పిడికిటి గోపాల్ చౌదరి, సాయి, నవీన్,బాలు,తదితరులు పాల్గున్నారు.

# సఫాయి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి....

**గ్రామపంచాయతీ ముందు సఫాయి కార్మికుల నిరసన**

**కుల్కచర్ల, జూన్ 08, మన సాక్షి:**



పది నెలల నుండి ఇవ్వని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సఫాయి (పంచాయతీ) కార్మికులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామపంచాయతీ ముందు గ్రామస్తుల మద్దతుతో సఫాయి కార్మికులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ప్రభుత్వాలు మారిన కార్మికుల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిరోజు దుమ్ము ధూళి మురికిలో పని చేస్తున్న మా బాధలు ఏ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు.ప్రతి సంవత్సరం రెండు జతల బట్టలు ఇవ్వాలి అది కూడా ఇవ్వడం లేదని మొరపెట్టుకున్నారు.ఎక్కడ చూసిన పంచాయతీ కార్మికులను చిన్న చూపు చూస్తున్నారు.పది నెలల నుండి జీతాలు ఇవ్వకుంటే ఇంట్లో పూట గడవని పరిస్థితి ఉందని ఆవేదనకు గురయ్యారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సఫాయి కార్మికులు గుండుమల్ల వెంకటయ్య, ఏర్పుల నర్సమ్మ, గుండుమల్ల నర్సమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాగినటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

**నాగిరెడ్డిపేట్, జూన్,08, మన సాక్షి:-**



నాగిరెడ్డిపేట మండలంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎల్లారెడ్డి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్, తెలిపారు, శనివారం గోలి లింగాల గ్రామంలో ఎమ్మెల్యే మదన్మోహన్ కృషితో నూతన బోరు మోటర్ ను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు బోరు మోటర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో,ఎల్లారెడ్డి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్ %వఞ% సర్పంచ్ శివకుమార్ రవి అశోక్ గౌడ్ శెన్నం బాల పోచయ్య రమేష్ గంగారాం తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

# అనుమతులు లేకుండా బీఎస్ఎన్ఎల్ పనులు.

**నేలకొండపల్లి, జూన్ 8 మన సాక్షి:**



అనుమతులు లేకుండా ఆర్అండ్బ రహదారి ని తవ్వకాలు చేపడుతుండటంతో శాఖ ఎస్.ఈ. శ్యామ్ ప్రసాద్ మండిపడ్డారు. అనుమతులు వచ్చే వరకు పనులు చేయవద్దని పనులు నిలిపివేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం నుంచి రాజేశ్వరపురం వరకు బీఎస్ఎన్ఎల్ పైపులైన్ పనులు వేసేందుకు సదరు కాంట్రాక్టర్ జెసీబీలతో రహదారి ని తవ్వకాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆర్అండ్బి ఎస్.ఈ. శ్యామ్ ప్రసాద్ నేలకొండపల్లి, కోనాయిగూడెం గ్రామాల మధ్య జరుగుతున్న పనులను శనివారం పరిశీలించారు. రహదారి ని ఇష్టానుసారంగా తవ్వకాలు పట్ల అగ్రహం . వ్యకం చేశారు. అనుమతులు లేకుండా ఎలా తవ్వకాలు చేపట్టారనిమండిపడ్డారు. వెంటనే పనులు నిలిపివేయాలని ఆదేశించారు. అనుమతులు వచ్చిన తరువాత రహదారి, భవనాల శాఖ అధికారులు మార్కింగ్ ఇచ్చిన తరువాత నే తవ్వకాలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి.నేలకొండపల్లి–రాజేశ్వరపురం గ్రామాల మధ్య చేపట్టిన తవ్వకాలను పరిశీలించారు. పనులు చేయటం పట్ల అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఆర్అండ్ జెఈ దేవేందర్ ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కృషి**

**బడిబాట కార్యక్రమం కరపత్రాలు ఆవిష్కరణ**

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**







**మిర్యాలగూడ టౌన్, జూన్ 08, మన సాక్షి:**

ప్రభుత్వ పాఠశాలలో సాధించిన ఫలితాలపై విస్తృత ప్రచారం అవసరమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ, బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బక్కలవాడ ఉపాధ్యాయులచే రూపొందించబడిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాలలో సాధించిన ప్రగతి, ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న మౌలిక భౌతిక సదుపాయాల సంబంధించి ఇల్లిళ్ళు తిరిగి తల్లిదండ్రులకు వివరించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతి పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం ఎలక్ట్రిఫికేషన్ మైనర్ రిపేర్లు మూత్రశాలలు మరుగుదొడ్ల రిపేర్లు మరియు నిర్మాణానికి నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టనిందని పాఠశాల ప్రారంభం నాటికి అందుబాటులో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో 10/10 జిపిఏతో ప్రతిభ చాటారని భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు నమ్మకాన్ని కల్పించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి “మీ డబ్బు మీ దగ్గరే మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర.. ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించండి వాళ్ళ భవిష్యత్తును తీర్చిదిద్దండి”అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి శ్రీకారం చుట్టారని స్వయం సహాయక సంఘాలు విద్యార్థుల తల్లుల కమిటీలు బాధ్యత తీసుకొని విద్యార్థుల నమోదు చేయించి పాఠశాలల పనితీరును పర్యవేక్షించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. బాలికల ఉన్నత పాఠశాలలో వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో గ్రౌండ్ నందు మట్టి పోయించి లెవెల్ చేయించారు.ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల పదవి కాలంలో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఎటువంటి సమస్యలు నా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు, విజయ కుమారి, ధర్మానాయక్, కరుణాకర్ రెడ్డి, కస్తూరి ప్రభాకర్, కౌన్సిలర్ లావూరి రవి, పట్టణ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, చలపతిరావు, ధీరావత్ రవితేజ, కుర్ర నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు

**10 జిపిఏ సాధించిన విద్యార్థి సోనియాకి ప్రశంశలు**

**బడిబాట పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**



**మిర్యాలగూడ టౌన్,జూన్ 08,మన సాక్షి:**

జిల్లాలోని అతిపెద్ద పాఠశాలగా పేరు అందిన బక్కలవాడ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యా సంవత్సరం అత్యున్నత ఫలితాలు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి సహోపాధ్యాయుల బృందాన్ని, 9 నుంచి 10 జిపిఏ సాధించిన 28 మంది విద్యార్థినీ విద్యార్థులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. పాఠశాలలో 133 మంది పదవ తరగతి పరీక్ష రాయగా అందులో 122 మంది ఉత్తీర్ణులు కావడం ద్వారా 94 శాతం రిజల్ట్ సాధించిన పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించి ఉచితంగా మెరుగైన విద్యను పొందాలని ఈ సందర్భంగా బక్కలవాడ స్టాఫ్ రూపొందించినటువంటి కరపత్రాన్ని ఆయన ఆవిష్కరిస్తూ స్టాఫ్ ని విద్యార్థుల్ని ప్రశంసించారు. బడిబాటల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మీ డబ్బు మీ దగ్గరే మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర అన్నస్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడం ద్వారా పైసా ఖర్చు లేకుండా ఉన్నతమైన ఫలితాలను సాధించవచ్చుని,మిర్యాలగూడ ప్రాంత ప్రజలు బక్కలవాడ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించాలని కోరారు.లీగల్ లిటరసీ క్లబ్ ఇంచార్జ్ ప్రభాకర్ కస్తూరి 9 ఆపైన గ్రేడ్ లు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే ద్వారా డిక్షనరీలు అందజేశారు.బడిబాటలో సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలన్న సంకల్పంతో రూపొందించిన పోస్టర్ “మీ డబ్బులు మీ దగ్గరే మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర”ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించడం ద్వారా మెరుగైన విద్య అవకాశాలను పొందాలని సూచిస్తూ రూపొందించిన రెండు పోస్టర్లను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పద్మావతి, నాగరాణి సైదమ్మ అప్పమాంబ, యాదగిరి రెడ్డి అనిల్ కుమార్ ,రహీం,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తలకొల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల అవగాహన

**-గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి**



**గజ్వేల్,జూన్08,మనసాక్షి**

గజ్వేల్ ఎన్సిసి విద్యార్థులకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాయ్స్ హబ్ ఆడిటోరియంలో మైనర్ డ్రైవింగ్,ట్రాఫిక్ నిబంధనల గురించి,రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు.మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు.మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే, వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.వేగంగా వెళ్లే వాహనానికి,సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు.మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు.పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు.జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్,మైనర్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,విఔట్ సీట్ బెల్ట్,విఔట్ హెల్మెట్,విఔట్ డ్రైవింగ్ లైసెన్స్,ఓవర్ స్పీడ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్,మరియు నిబంధనలు ఎలా పాటించాలి అనే అంశంపై చట్టాలు జరిమానాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి కోఆర్డినేటర్ సుదీర్, మేజర్ రాంహరి,సుబేదార్ బాచిట్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల ఖాళీలను పదోన్నతుల్లో చూపించాలి

**మిర్యాలగూడ టౌన్, జూన్ 08, మన సాక్షి:**



విద్య శాఖ ఉన్నత అధికారులు విడుదల చేసిన ఉపాధ్యాయ పదోన్నతుల్లో జూన్ మాసంలో ఏర్పడే ఖాళీలను కూడ చూపి పదోన్నతులు కల్పించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.శనివారం మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ చాలా సంవత్సరాలు తర్వాత విద్యశాఖలో పదోన్నతులు కల్పిస్తున్నారని పెద్ద మొత్తంలో పదోన్నతులు కల్పిస్తే ఎక్కువ మందికి అవకాశాలు వస్తాయని చెప్పారు.జూన్ నెలలోనే పదోన్నతులు ఇస్తున్నందున ఈనెలలో ఏర్పడే ఖాళీలను పదోన్నతుల్లో ఎందుకు విద్యాశాఖ అధికారులను చూపించరని ప్రశ్నించారు.తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క జూన్ నెలలోనే 2నుండి 3 వెల ఖాళీలు ఏర్పడే అవకాశం ఉంటుందని ఆయా ఖాళీలను ప్రస్తుత పదోన్నతులతో భర్తీ చేయాలని కోరారు. విద్య శాఖ అధికారులు తక్షణం స్పందించి జూన్ మాసంలో ఏర్పడే ఖాళీలను గుర్తించి పదోన్నతుల్లో చూపి భర్తీ చేయాలని, లేని పక్షంలో ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. సమావేశంలో బంజారా ఉపాధ్యాయ సంఘం నాయకులు మక్ల నాయక్,శంకర్ నాయక్,శ్రీను నాయక్,హరి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతికి ప్రగాఢ సంతాపం

**మిర్యాలగూడ టౌన్, జూన్ 08, మన సాక్షి:**



రామోజీ సంస్థల అధినేత, మార్గదర్శి చిట్ ఫండ్స్, ఈనాడు మీడియా , పత్రిక,వ్యవస్థాపకులు పద్మ విభూషణ్ రామోజీరావు మృతికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా పత్రిక, మీడియా రంగంలో అనేక సంస్థల స్థాపించి వేల కుటుంబాలకు ఆశ్రయము కల్పించిన మహనీయులుగా అభిమానించారు.ఫోర్త్ఎస్టేట్ గా పిలవబడే మీడియా రంగంలో నీతి నిజాయితీలకు తావిచ్చి అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగే విధంగా పనిచేశారన్నారు.పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం స్థాపించబడిన తెలుగుదేశం పార్టీకి ప్రతి అభివృద్ధి పనికి అండగా నిలిచారన్నారు.నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరుకునే మహోన్నత వ్యక్తి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడాన్ని కొన్ని వేల కుటుంబాలు జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సంతాప కార్యక్రమంలో రాష్ట్ర నాయకుల జడ రాములు యాదవ్, కాసుల సత్యం పార్లమెంటు మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ జానీమియా, వేములపల్లి మండల అధ్యక్షులు జయ రామాచారి,మహిళా అధ్యక్షురాలు కలికాంబ మాడుగుల పల్లి,మండల ప్రధాన కార్యదర్శి కట్ట అనంత రెడ్డి,ఆడవిదేవులపలి మండల్ ప్రధాన కార్యదర్శి రాములు నాయక్,సీనియర్ నాయకులు నానక్ సింగ్,జాన్ రెడ్డి,టీడీపీ కార్యర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

**మిర్యాలగూడ టౌన్, జూన్ 08, మన సాక్షి:**



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని చెన్నైపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం తిపురరాం మండలంలోని మాటూర్, చౌళ్ళతండలలో చెన్నైపాలెం ఉన్నత పాఠశాల ఆద్వర్యంలో నూతన అడ్మిషన్ల కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విశాలమైన తరగతి గదులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత మధ్యాహ్న భోజన వసతి, నోటు పుస్తకాలు అందించబడుతుందని చెప్పారు. అనుభవం కల్గిన ఉపాధ్యాయ బృందం,ఆట పాటల ద్వారా ఒత్తిడి లేని విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడులనే ఆదరించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ,మక్లా, నర్సింహా స్వామి, మాలోత్ దశరథ్ నాయక్,శ్రీదేవి, దుర్గామల్లేశ్వరి, పండరి, వాసు,మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

**నడిగూడెం,జూన్ 08, మన సాక్షి :**




ప్రభుత్వ బడులను బలోపేతం చేయుటకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని చాకిరాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని చాకిరాల గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ రవీందర్ సిఆర్పి నందిగామ రామారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన మండల నాయకులు

**రామసముద్రం,జూన్ 08,మన సాక్షి:**



మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మండలం లోని వైసీపీ నాయకులు శనివారం తిరుపతిలోని ఆయన నివాసంలో పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకం కలిశారు.మంత్రి మండలనాయకులను పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.సార్వత్రిక ఎన్నికలుపై చర్చించారు. గెలుపు ఓటమి సహజమని మీరు అదర్య పడకండి నేను మీకు తోడుగా ఉంటానని అన్నారు. మండలంలోని వైసీపీ మండలనాయకులు కార్యకర్తలు కలిసి కట్టుగా గెలుపు కోసం కష్టపడ్డారని మీకు ఎల్లవేళలా నేను ఎంపి మిథున్ రెడ్డి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ రామచంద్రారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్ సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు,దర్శన్ గౌడ్, శ్రీరాములపల్లె వెంకటప్ప, కృష్ణ మూర్తి,హరినాథ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి గుడికి మైక్ సెట్ బహుకరణ

**పెద్దపల్లి జిల్లా ధర్మారం జూన్ 8 (మనసాక్షి)**



ధర్మారం మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం యువ నాయకులు రేగుల హేమలత,బిజితేందర్. ఈరోజు స్థానిక రేణుక ఎల్లమ్మ దేవి ఆశీస్సులు ఉండాలని కోరుతూ. ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు పాలకుర్తి రాజసం గౌడ్ తోడేటి తిరుపతి గౌడ్ బొమ్మగాని తిరుపతి గౌడ్ నాడెం శ్రీనివాస్ గౌడ్ పాలకుర్తి పెద్ద రాజేశం గౌడ్ బొమ్మగాని సతీష్ గౌడ్ గాజుల రాజు గౌడ్ పొన్నం స్వామి గౌడ్ నూనె రాజయ్య మహంకాళి మల్లయ్య మేడమ్ ఓదెలు పాల్గొన్నారు

# గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**సూర్యాపేట,జూన్ 08,మనసాక్షి:**




**పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలి**

**అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక.**

గ్రూప్ 1 ప్రీమిలినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆదనవు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక అన్నారు. శనివారం స్థానిక సాయి గౌతమి జూనియర్ కాలేజి లో చేపట్టిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరగాలని , అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా ముందు పరీక్షా పత్రాలు ఓపెన్ చేయాలని అలాగే ఉదయం 8.00 గంటల నుండి అభ్యర్థులు లోపలికి పంపడం జరుగుతుందని అన్నారు. ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాల్లో ఉదయం 9.00 నుండి బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని సూచించారు. అభ్యర్థులు కేంద్రాలకు త్వరగా చేరుకోవాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో ఉదయం 10.00 గంటలకు గేట్లు మూసివేయాలని ఎట్టి పరిస్థితుల్లో లోపలికి అనుమతి ఇవ్వొద్దని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ముక్యంగా అన్ని కేంద్రాల్లో నిరంతర విద్యుత్ తో పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది నిర్దేశించిన సమయానికి చేరుకోవాలని సూచించారు. అలాగే అభ్యర్థులు హాల్ టికెట్ లో గల అంశాలను తప్పక పాటించాలని జిల్లాలో ఏర్పాటు చేసిన 32 కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులు పరీక్షలకు రాయనున్నారని, 9న ఉదయం హుజూర్ నగర్, కోదాడ, అలాగే తిరుమలగిరి, తుంగతుర్తి నుండి అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్.టి.సి బస్సుల సదుపాయం కల్పించామని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ , రీజనల్ కో ఆర్డినేటర్ డా. వెంకటేశం, ప్రిన్సిపల్. వై లక్ష్మయ్య గౌడ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగార్జున సాగర్, జూన్ ,08, మన సాక్షి :**



అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ ను శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు . దీనిలో భాగంగా శనివారం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని విజయ విహార్ అతిథిగృహానికి చేరుకున్న వీరికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ జిఎం (ప్రాజెక్ట్స్) ఉపేందర్ రెడ్డి, హెూటల్స్ జిఎం నాదన్, జిల్లా పర్యాటక అధికారి శివాజీ స్వాగతం పలికారు. అనంతరం వీరు బుద్ధవనాన్ని స్థానిక శాసనసభ్యులు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ల తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనానికి చేరుకున్న వారికి బుద్ధవనం ఓఎస్డీ సూదన్‌రెడ్డి, బౌద్ధ విశ్లేషకుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి పుష్ప గుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బుద్ధవనంలో నీ బుద్ధ చరిత వనములో బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. ఆ తర్వాత బుద్ధవనంలో మహాస్తూపం, స్తూపవనం,జాతక వనం, ధ్యానవనంలను వారు తిలకించారు. మహాస్తూపం లోపల కొంత సేపు ధ్యానం చేశారు. ఆపైన బుద్ధ వనం లో నూతనముగా ఏర్పాటు చేయనున్న వ్యూ పాయింట్ ప్రాంతాన్ని పరిశీలించారు .బుద్ధవనం విశేషాలను వివరాలను ప్రముఖ బౌద్ధ విశ్లేషకుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వారికి వివరించారు.
బుద్ధవనంలో దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు కల్పిస్తున్న వసతుల గురించి బుద్ధవనం అధికారులను అడిగి తెలుసుకున్నారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.అనంతరం బుద్ధవనం అభివృద్ధి పనుల పురోగతి, మెరుగైన వసతుల కల్పనపై బుద్ధవనం, పర్యాటక శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అటు పెమట విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరు విజయ విహార్ అతిథి గృహం ప్రాంగణంలోని రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్ ఇతర ప్రాంతాలను పరిశీలించారు. పర్యాటకులతో వారికి అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అన్నపూర్ణ ,పర్యాటక అభివృద్ధి సంస్థ జీఎం (ప్రాజెక్ట్స్) ఉపేందర్ రెడ్డి, హెూటల్స్ జిఎం నాదన్, నల్లగొండ జిల్లా పర్యటక శాఖ అధికారి శివాజీ , విజయ విహార్ మేనేజర్ కిరణ్ , లాంచ్ యూనిట్ మేనేజర్ హరి ,మిర్యాలగూడ డి. ఎస్. పి .రాజశేఖర్ రాజు, సీఐ బీసన్న, ఎస్ ఐ సంపత్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి జూపల్లికి ఘనంగా సన్మానం

**నాగార్జున సాగర్ ,జూన్ 8,మన సాక్షి :**



తెలంగాణ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును తెలంగాణ టూరిజం విజయ విహార్ రెస్టారెంట్ నిర్వాహకులు మిట్టపల్లి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. నాగార్జునసాగర్ పర్యాటకరంగా అభివృద్ధిలో భాగంగా సాగర్ సందర్శించిన పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం నాడు నాగార్జునసాగర్ టూరిజం గెస్ట్ హౌస్ విజయ విహార్ లోని రెస్టారెంట్ ను సందర్శించి పరిశీలించారు. రెస్టారెంట్లో పర్యాటకులకు అందుతున్న సౌకర్యాల గురించి, భోజనం నాణ్యత గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి విజయ విహార్ రెస్టారెంట్ సందర్శించిన సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ జీఎంలు ఉపేందర్ రెడ్డి ,నాదన్, జిల్లా పర్యటక శాఖ అధికారి శివాజీ ,విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్ , విజయ విహార్ రెస్టారెంట్ సిబ్బంది ఉన్నారు.

# బ్యాంకు అధికారులను మోసం చేస్తూ రుణాలు

## - నిందితుల అరెస్టు

**నల్లగొండ,జూన్ 08,మన సాక్షి:**



అమాయక ప్రజల ఆధార్ కార్డు సేకరించి అడ్రస్సులు మారుస్తూ బ్యాంక్ అధికారులను మోసం చేస్తూ రుణాలు పొందుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . నల్లగొండ పట్టణానికి చెందిన చైతన్య పూరి కాలనీలోని కాశమల్ల నాగరాజు హైదరాబాద్ మణికొండ కు చెందిన ఆఫ్సెట్ ఐటి సొల్యూషన్ సీఈవో కాశమల్ల క్రాంతి కుమార్ హైదరాబాద్ మాదాపూర్ కు చెందిన చిలువేరు సతీష్ లను అరెస్ట్ చేసి వీరు వద్ద నుండి 27 ఆధార్ కార్డులు, 1,32,600 నగదు, 44 సెల్ ఫోన్లు, రెండు కార్లు, పాన్ కార్డులు 83. సిమ్ కార్డులు 18. క్రెడిట్ కార్డులు 92 .రబ్బర్ స్టాంపులు 64. లాప్టాప్ లు 3 .కలర్ ప్రింటర్ ఒకటి. బోగసంస్థల పత్రాలు తొమ్మిది స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీళ్ల ఎలా అక్రమంగా లోన్లు తీసుకుంటారో వివరించారు. కట్టంగూరు మండలం కురుమూర్తి గ్రామానికి చెందిన కాశముల క్రాంతి కుమార్ హైదరాబాద్ లో ఎంబీఏ చదివి సాఫ్ట్వేర్ కంపెనీ స్వయంగా పెట్టుకొని నష్టాలు రాగా అదే కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్న చిలువేరు సతీష్ తక్కువ సమయంలో ఎక్కువ అక్రమ సంపాదన సంపాదించాలి అనే దురుద్దేశంతో తన బాబాయి అయిన నల్గొండ పట్టణానికి చెందిన కాశముల నాగరాజు దగ్గర ఆధార్ కార్డు తీసుకొని కొంత డబ్బు ఇస్తానని చెప్పగా ఆయన ఒప్పుకొని అతనికి తెలిసిన కొంత మంది ఆధార్ కార్డు లు తీసుకుని వచ్చి ఇచ్చాడ అని ఆ తర్వాత వారి ఆధార్ కార్డుల సహాయంతో పాన్ కార్డులు తీసుకొని ఫోన్ నెంబర్లతో లింక్ చేయడానికి కొత్త సిమ్ కార్డులు తీసుకొని ఆధార్ కార్డులను ఫోటోషాప్ లో అడ్రస్లను మాత్రమే మార్చి మార్ఫింగ్ చేసి వివిధ బ్యాంకులలో అకౌంట్ ఓపెన్ చేసి బ్యాంక్ పాస్ పుస్తకాలను చెక్ బుక్ లను ఏటీఎం కార్డులను వీరి వద్దనే పెట్టుకొని వాటి ద్వారా విరే నగదు బదిలీ చేసి అట్టి వ్యక్తుల బోగస్ కంపెనీలను తప్పుడు పత్రాలను సృష్టించి వీరు ఇక్కడ ఉద్యోగస్తులని వీరి ఆదాయం అధికంగా చూపించడానికి కొన్ని లావాదేవీలు చేసి సివిల్ స్కోర్ పెంచుకొని లోన్లు తీసుకొని క్రెడిట్ కార్డులు తీసుకొని బ్యాంకు కు కట్టకుండా జల్సాలు వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు .ఎవరికైనా ఎలాంటి వ్యక్తిగత ఆధారాలు మోసపూరిత వ్యక్తులకు ఇచ్చి మోసపోవద్దని ఎస్పి హెచ్చరించారు.

# మల్లన్న గెలుపు అభివృద్ధికి మలుపు



**అర్వపల్లి,జూన్ 8,మన సాక్షి:**

నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల నియోజకవర్గం నుండి 18 వేల మెజారిటీతో విజయం సాధించిన మల్లన్న గెలుపు అభివృద్ధి మలుపు అని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దారూరి యోగానంద చార్యులు అన్నారు.మల్లన్న విజయం నిరుద్యోగులకు పట్టభద్రులకు మేధావుల విజయమని అన్నారు. ప్రశ్నించే గొంతుక మల్లన్న ఎవరికి తలవంచకుండా భయపడకుండా, నిజాలను మాట్లాడతాడని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీల, ఆధ్వర్యంలో అభివృద్ధి చెందాలని కోరారు, స్థానిక సంస్థలలో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినట్లయితే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజేందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుల రమేష్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యువజన అధ్యక్షుడు నజీర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, భైరబోయిన మహారాజు, మేకల రాంబాబు, కుంకుడు పాల రవీందర్, సాయిని శేఖర్, వీరస్వామి, గణేష్, కొ మారి వీరయ్య, కే సగాని మహేష్ పులిచెర్ల, ప్రభాకర్, యాదగిరి, యోగి, నల్లగుంట్ల శ్రీనివాస్ నాయుడు, ఎండి అమీన్ పాల్గొన్నారు.

# బుద్ధవనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తాం







## టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగార్జునసాగర్ ,జూన్ ,8 . మన సాక్షి :**

బౌద్ధ టూరిజం సర్క్యూట్లో తెలంగాణ రాష్ట్రంలోని బుద్ధ వనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.శనివారం నాడు స్థానిక శాసనసభ్యులు పొందూరు జై వీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి బుద్ధవనాన్ని సందర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టూరిజం ప్రమోషన్ లో భాగంగా నాగార్జున సాగర్ లోని బుద్ధవనంను సందర్శించాం అన్నారు.
బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునసాగర్‌లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రంగా బుద్ధవనాన్ని గొప్పగా నిర్మించారన్నారు.ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తాం అని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బుద్ధవనంను పర్యాటక, ఆధ్యాత్మిక గమ్యానికి కేంద్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు.ప్రపంచానికి బౌద్ధ వారసత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం యువతపై ఉంది అని పిలుపునిచ్చారు.నాగార్జున సాగర్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అని ఆ దిశగా నూతన ప్రతిపాదనలు చేపట్టబోతున్నామని తెలిపారు. దానిలో భాగంగా ట్రెక్కింగ్, చిల్డ్రన్స్ ప్లే గేమ్స్ లతో ఆహ్లాదకరమైన పర్యాటక వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం నాగార్జునసాగర్ లోని బుద్ధవనం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సందర్శించాల్సిన బౌద్ధ సంప్రదాయ వారసత్వ ఆధ్యాత్మిక కేంద్రం అని అన్నారు.

# ఆడబిడ్డల కుటుంబాలకు అండగా... నాయకుడు బీరవెల్లి..!

**- నూతన సేవా కార్యక్రమానికి శ్రీకారం**



**వేములపల్లి, జూన్ 08, మన సాక్షి:**

మండల కేంద్రంలోని రావులపెంట గ్రామంలో వివాహం చేసుకునే ఆడపిల్లలకు బి.ఎస్.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరవెల్లి సతీష్ రెడ్డి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.శనివారం బచ్చలకూరి వెంకన్న కుమార్తె భవాని వివాహానికి 10,116 రూపాయల కళ్యాణ కానుకను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఫౌండేషన్ ని ఆదర్శంగా తీసుకొని.....ఆడపిల్లల వివాహం చేసే తల్లిదండ్రులకు కొంత అండగా నిలబడాలని ఉద్దేశంతో నూతన సేవా కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శీలం శ్రీనివాస్,ఉత్తర్ల సురేష్, పజ్జూరి శీను, సుదర్శన్,ఇంద్రపల్లి సునీల్, పిట్టల శీను,పల్లయ్య,జంగిలి ఎల్లయ్య, శీలం సురేష్, సుమన్ రెడ్డి, గోపి నాగేందర్,లింగస్వామి, సైదులు,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృగశిరతో కిటకిటలాడుతున్న చేపల మార్కెట్

**మంగపేట జూన్ 8, మన సాక్షి ప్రతినిధి**





మృగశిర కార్తె సందర్భంగా పూర్వకాలం నుండి వస్తున్న సాంప్రదాయం ప్రకారం, చేపలను కొనుగోలు చేసి, వాటిని భుజించే సాంప్రదాయం నేటికీ కొనసాగుతున్నది. అందులో భాగంగా శనివారం మృగశిర కార్తె ప్రవేశం రోజు, ములుగు జిల్లా మంగపేట మండలంలోని వివిధ గ్రామంలో చేపల మార్కెట్లో, దూర ప్రాంతాల నుండి వచ్చిన చెరువు పెంపకం చేపలతో పాటు, గోదావరి చేపలు, ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మార్కెట్లోకి వ్యాపారులు తీసుకువచ్చి విక్రయించారు. కొంత మంది గోదావరి నది ప్రాంతానికి వెళ్లి మత్స్యకారుల వలలో పడిన తాజా చేపలను వేకువ జాము నుండే అక్కడి కక్కడే కొనుగోలు చేసి ఇళ్లకు పట్టుకోచ్చారు. దూర ప్రాంతాల నుండి చెరువులో పెంపకం చేపలు, ఇతర ప్రాంతాల నుండి మంగపేట, కమలాపురం, రాజుపేట, చేపల మార్కెట్ లో కొనుగోలుదారులతో కిటకిట లాడుతున్నది. మరి కొంతమంది శనివారం రోజు వచ్చిందని అయినా, కానీ చేపలను తినే సాంప్రదాయాన్ని కొనసాగి స్తామని, మరి చేపలను కొనుగోలు చేసి చేపల పులుసు, ముక్కల వేపుళ్ళతో వారి, వారి ఇళ్లల్లో చేప ముక్కలకు దట్టించిన మసాలా సువాస నలతో ఘుమ, ఘుమ లాడు తున్నాయి. మృగశిర కార్తె సందర్భంగా, చేపలను కొనుగోలు చేసేందుకు క్యూలు కట్టడంతో, చికెన్, మటన్ షాపులు లో బేరాలు తగ్గటంతో వెల,వెల పోయాయి.

# అంగరంగ వైభవంగా సాయి సన్నిధిలో బాబా వేడుకలు

**చింతపల్లి,జూన్ 08,మన సాక్షి:**



హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటు పడుతూ దైవ సంకల్ప కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి దైవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం మన అదృష్టమని షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ అన్నారు. శనివారం చింతపల్లి మండలం కేంద్రంలోని స్థానిక సాయి బాబా మందిరంలో 17వ వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని గత రెండు రోజుల నుండి ఎంతో అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగ వేలాది మంది భక్తుల నడుమ ఉత్సాహాలను జరుపుకోవడం మన ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. అందులో భాగంగానే ఈరోజు స్వామి సన్నిధిలో ఉదయం నుండి వేద పండితులచే మంట పా రాదన పూజలు ఆవాహనములు బే రుండ లక్ష్మీనరసింహ హెూమము లక్ష్మి కామదేను హెూమం తదితర కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమాలకు జిల్లా నలమూరిలోనే కాకుండా ఇతర జిల్లాల నుండి వేలాది మంది భక్తులు ఈ వారోత్సవాలకు హాజరై ఎంతో ఉత్సాహంగా స్వామి వారిని దర్శించుకుని దైవదర్శనాన్ని చేసుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శనానికి విచ్చేసిన భక్తులు దైవ సన్నిధిలో నిర్వహిస్తున్న గోశాలను తిలకించి ఆలయ కమిటీ నిర్వాహకులను అభినందించారు.. ఈ కార్యక్రమానికి నలుమూలల నుండి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మరో రెండు రోజులు నిరనిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు జిల్లాల నుండి చేసిన ప్రముఖ రాజకీయ నాయకులకు ఆలయ సన్నిధిలో ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి, ధనంజయ , కోశాధికారి ఊరే కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కోమిరిశెట్టి వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, వేద పండితులు చండి ఉపాసకులు కొడకండ్ల శ్రీరామ్ శరన్ శర్మ, బ్రహ్మశ్రీ చానగొండ శివ కిరణ్ శర్మ, ఆలయ పూజారులు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు మృతి పట్ల సంతాపం

**మిర్యాలగూడ టౌన్, జూన్ 08, మన సాక్షి:**



ఈనాడు గ్రూప్ సంస్థల యాజమాన్యం రామోజీ రావు పరామదించడంపట్ల మిర్యాలగూడ పట్టణంలో టిడిపి కార్యాలయంలో సంతాపం తెలిపారు. టీడీపీ జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు వి ు ంా ్య ల గ ా డ నియోజకవర్గం ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు రామోజీ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామోజీ రావు జీవితం యువతకు,లక్ష్యం చేరాలంటే వారి కృషి ఆదర్శ మన్నారు. వార్త రంగంలో విన్నుతామైన శైలి, ఎన్నో సంస్థలు నెలకొలిపి వేల కుటుంబలకు జీవన ఉపాధి కల్పించిన మహర్షి అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ టియుసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉప్పలపాటి గోపాల కృష్ణ,రాష్ట్ర బీసీ నాయకులు దాసరాజ్ జయ రాజ్,రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షులు ఏచూరి అనంత రాములు,రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు నసీరోద్దీన్ బాబా, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు చవల వెంకటేశ్వర్లు,నాయకులు మేరెడ్డి మాధవ రెడ్డి, కస్తూరి సత్యనారాయణ, పోట్ల శంకర్రావు గర్దాస్ ప్రభాకర్,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఇండ్ల గణేష్, గంధం సత్యనారాయణ,శోభనద్రి పాల్గొన్నారు

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

**- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**చింతపల్లి,జూన్ 08,మన సాక్షి:**



దైవ చింతనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని తెలంగాణ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా మందిరంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా నాగార్జునసాగర్ పర్యాటన లో భాగంగా బాబా దర్శించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మంచి కంటి ధనంజయ వారిని ప్రత్యేక ఆహ్వానించి దైవ సన్నిధిలో వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేయించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేటి సమాజం లోని ప్రతి ఒక్కరు దైవచింతన తో మానసిక ప్రశాంతత నెలకొంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాలకి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పురాతన దేవాలయాలన్నింటినీ పునరుద్ధరించి పర్యాటకులకు ఆహ్లాదాన్ని ఇచ్చే విధంగా అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ ప్రాంతంలో ఇంత ఆహ్లాదకరమైన ప్రశాంతతగా సాయిబాబా మందిరం నెలకొల్పుకొని ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు జరుపుకోవడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. నల్గొండ జిల్లాలోని ఇంతటి ఆహ్లాదకరమైన దేవాలయం మరి ఎక్కడ లేదన్నారు. అదే విధంగా ఎంతో పెద్ద ఎత్తున గోషాలను కూడా ఆలయ కమిటీ నిర్వాహకులు పోషించడం అభినందనీయం అన్నారు. మును ముందు ఈ దేవాలయం మరింత అభివృద్ధి చెందిందని వారు పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ లాంటి వ్యక్తులు మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర రాజకీయ రంగాలలో రాణించి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాలన్నారు. భక్తి భావం ఎంతో ప్రశాంతంగా ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు చైర్మన్ మంచి కంటే ధనంజయ, కోశాధికారి ఊర కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్,వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి

**- ప్రాంతీయ ఉద్యాన అధికారి కన్న జగన్**

**సూర్యాపేట,రూరల్ జూన్ 08,మన సాక్షి:**



నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని సూర్యపేట ప్రాంతీయ ఉద్యాన అధికారి కన్న జగన్ అన్నారు. సూర్యాపేట మండల పరిధిలో నీ కేసారం గ్రామం లో డాక్టర్ దండ మురళీధర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో నూతనంగా ఆయిల్ ఫామ్ మొక్కలను నాటే కార్యక్రమం ను మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ,కోతుల, బెడదలేద అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని అన్నారు ఈ కార్యక్రమం లో ప్రముఖ డాక్టర్ దండ మురళీదర్ రెడ్డి, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్ , ఫీల్డ్ అసిస్టెంట్ యానాల సుధాకర్ రెడ్డి, జైన్ డ్రిప్ ప్రతినిధి జెట్టి మల్లేష్ తదితరులు పాలుగోన్నారు.

# అనన్య డ్రైవింగ్ స్కూల్ ప్రారంభం

**అర్వపల్లి,జూన్ 08,మన సాక్షి:**



మండల కేంద్రంలో డ్రైవింగ్ స్కూల్ మరియు ట్రావెల్ ఏజెన్సీ కార్యాలయాన్ని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు శనివారం ప్రారంభించారు. అనన్య కార్ డ్రైవింగ్ మరియు ట్రావెలింగ్ ఏజెన్సీ ద్వారా మండల ప్రజలకు ఉత్తమ సేవలందించాలని నిర్వహణకుడు బోళ్ల వెంకటనారాయణను కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కొత్త వాహనాలు మార్కెట్లోకి వస్తున్నాయని వాటిని అనుభవం ఉన్నవారితో కొత్తవారికి డ్రైవింగ్ నేర్పించి లైసెన్స్ ఇప్పిస్తామని నిర్వాహకులు తెలియజేశారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుల రమేష్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సిగ నసీర్ గౌడ్, మూసి చైర్మన్, అల్వాల వెంకటస్వామి ముదిరాజ్, సేవాదళ్ అధ్యక్షుడు గిరిబాబు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అమీన్, పులిచర్ల ప్రభాకర్, యోగి, పాల్గొన్నారు.

అనన్య కారు డ్రైవింగ్ మరియు ట్రావెల్ ఏజెన్సీ నిర్వాహకులు బోళ్ల వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

# పబ్లిసిటీ పిచ్చోడు ఆర్.జే.వెంకటేష్

**బీఎస్పీకి జాతీయస్థాయిలో గుర్తింపు**

**హామీ నెరవేర్చమంటే ఉలికిపాటు ఎందుకు..?**

**మదనపల్లె టౌన్, జూన్ 08,మన సాక్షి :**



ప్రతిరోజు ఏదో ఒక విధంగా ప్రజలకు కనిపించాలనే ఆతృతతో, అవగాహన లేకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ పబ్లిసిటీ కోసం పాకులాడే పిచ్చోడు ఆర్.జే.వెంకటేష్ అని బహుజన్ సమాజ్‌పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జేసీ.రమణ, జిల్లా ఇన్‌చార్జ్ బాలాజీ, నాయకులు శ్రీన్యాద్‌లు అన్నారు. శనివారం స్థానిక బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ....టీడీపీ అధినేత చంద్రబాబు మదనపల్లెకు వచ్చిన సందర్భంగా ప్రకటించిన మదనపల్లె జిల్లా కేంద్రం హామీని గుర్తుచేస్తూ, నెరవేర్చాలని ఓ రాజకీయపార్టీ ప్రతినిధులుగా కోరితే, గుర్తింపుకోసం మాట్లాడామని ఎద్దేవా చేయడం ఆర్.జే.వెంకటేష్‌కు తగదన్నారు. గుర్తింపు కోసం ఎవరు పాకులాడుతారో, నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని, బీఎస్పీ జాతీయపార్టీ అన్న సంగతి ఆయనకు తెలవకపోవడం హాస్యాస్పదమన్నారు. అందుకే మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంలో బీఎస్పీ ఏనుగు గుర్తు మొదటిస్థానంలో ఉందన్న విషయం తెలుసుకోవాలన్నారు. మదనపల్లె జిల్లా ఉద్యమం సాధనలో బీఎస్పీ నాయకులుగా ఉద్యమం చేస్తుంటే, అందులో నాకు అవకాశం ఇవ్వండని రోజు ఫోన్లు చేసి అడుక్కున్న విషయం ఆర్.జే.వెంకటేష్ మరచిపోయినా మాకు గుర్తుందన్నారు. నిమ్మనపల్లె అటవీప్రాంతంలో అడవిపందులను వేటాడిన కేసులో నిందితుడిగా, అటవీభూములకు కంచెవేసిన ఆక్రమణదారుడిగా, ఇతరుల భూముల కబ్జాదారుడిగా, పబ్లిసిటీ పిచ్చోడిగా ఆర్.జే.వెంకటేష్‌కు గుర్తింపు ఏనాటి నుంచో ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓ రాజకీయపార్టీ ప్రతినిధులుగా, పౌరులుగా ప్రశ్నించే హక్కు అందరికీ ఉంటుందని, గతంలో ఇచ్చిన హామీని గుర్తుచేసినందుకే కౌంటర్‌లు ఇవ్వడం తగదన్నారు. బహుజన సమాజ్‌పార్టీ అంబేద్కర్, కాన్షీరామ్ సిద్ధాంతాల కోసం బహుజన హక్కుల కోసం ఆత్మగౌరవ నినాదంతో ముందుకెళ్లేదన్నారు. పబ్లిసిటీ పిచ్చితో తమ పార్టీని నిందిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ మదనపల్లె మహిళా కన్వీనర్ సంధ్య, మీడియా కో కన్వీనర్ శివ, మహేష్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రెండు గేదెలు మృతి

**శాలిగౌరారం,జూన్ 8,మన సాక్షి:**



నేల మీద తెగిపడిన విద్యుత్ తీగలు రెండు గేదెలకు యమాపాశలాయ్యాయి .మేత మేస్తున్న రెండు గేదెలు విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాయి. శాలిగౌరారం మార్కెట్ కాలనీ కీ చెందిన బొడ్డు నాగరాజు రెండు గేదెలు గ్రామ శివారులో మేతకు వెళ్లాయి. ఇటీవల వేచిన భారీ ఈదురు గాలులకు విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి. తెగి పడిన తీగల వద్ద గేదెలు గడ్డి మేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అవి అక్కడిక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ దాదావు 50 వేల వరకు ఉంటుందని భాదితుడు నాగరాజు తెలిపారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వల్లే తన రెండు గేదెలు మృతి చెందాయని అధికారులు నష్ట పరిహారం చెల్లుంచాలని కోరారు.

# నీట్ ఫలితాల పై సమగ్ర విచారణ జరిపించాలి.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిని

**నేలకొండపల్లి, జూన్ 8 మన సాక్షి:**



నీట ఫలితాల పై సమగ్ర విచారణ జరిపించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...నీట్ లో పూర్తిగా అవకతవకతలు జరిగినట్లు ఆరోపించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ లో అవకతవకలు జరిగినట్లు పేర్కొన్నారు. ఒకే కేంద్రంలో ఆరుగురు కు టాప్ ర్యాంక్ లు రావటం అంటే ఎన్ని అక్రమాలు జరిగాయో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. విద్యార్థుల జీవితాల తో బీజేపీ ఆడుకుంటుందని అన్నారు. ఒకే కేంద్రం లో ఆరుగురు కు ఖచ్చితంగా 720 మార్కులు ఒకేలా ఎలా . వసాయని ప్రశ్నించారు. ఉన్నత సాయి దర్యాపు చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సోమనబోయిన సాయినవీన్, రాయపూడి రోహిత్, పిట్టల రాజా, వడ్లమూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఈటలకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలి



**అర్వపల్లి,జూన్ 8,మన సాక్షి:**

మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ముదిరాజుకు కేంద్ర క్యాబినెట్లో మంత్రి పదవి కేటాయించాలని, ముదిరాజ్ మహాసభ నాయకులు కోరారు. శనివారం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పరిపాలన అనుభవం, రాజకీయ అనుభవం, ఉన్న బీసీ నాయకులకి, ముఖ్యంగా వెనకబడిన ముదిరాజ్ సామాజిక వర్గం నుండి గెలిచిన రాజేందర్ కు మంత్రి పదవి ఇచ్చి బీసీల న్యాయమైన కోరికను తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు సాయిని మధు ముదిరాజ్, కనుక శ్రీనివాస్, బైరబోయిన పెద్దలు, జిన్నా అశ్విన్, ముదిరాజ్, మహేష్, సాయిని రాము ముదిరాజ్, సైదులు, గిరి, గణేష్, పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

**నల్లగొండ, జూన్ 08, మనసాక్షి.**



ఎం జె ఎఫ్ లైన్స్ క్లబ్ అండ్ నల్గొండ చేతన ఫౌండేషన్ చైర్మన్ కొంగర రామచంద్రరావు కుటుంబ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలోఆధ్వర్యంలో శనివారం స్థానిక పెరుమాండ్ల హాస్పిటల్ లో లయన్ ఏరియా లీడర్ జెగిని భీమయ్య ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్ జగన్ భీమయ్య మాట్లాడుతూ పట్టణానికి చెందిన పేద ప్రజలు వారికి ఆర్థిక సహకారం లేకపోవడంతో హైదరాబాద్కు వెళ్లి ఖరీదైన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోకవడం వలన క్యాన్సర్ వ్యాధి ముదిరి ప్రాణాంతకంగా తయారవుతుందని పట్టణ ప్రజల అవసరం కోసం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అందరూ దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాద్ కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో క్యాన్సర్ లక్షణాలు ఉన్న స్త్రీలు పురుషులు సుమారు కోటి రూపాయల విలువ చేసే మొబైల్ వాహనంలో ఉన్న అత్యంత ఆధునిక పరికరాలతో నిపుణులైన డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. రొమ్ములకు మమోగ్రఫీ గర్భాశయమునకు స్కానింగ్, ఊపిరితిత్తులకు ఎక్రే పాప్సనియర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు .ఈ శిబిరంలో సుమారుగా 160 మంది వ్యక్తులు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలోపి డీజీలు సతీష్ కుమార్ కోడె. లయన్ భీమయ్య .లయన్ రఘుపతి నేత. చేతన ఫౌండేషన్ సభ్యులు కొంగర రామచంద్రరావు. రంగారావు. ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అలీముద్దీన్. క్లబ్ అధ్యక్షులు లయన్ ఎల్ వి కుమార్ .ఎస్ వి డి జి లయన్ కె వి ప్రసాద్ .ప్రోగ్రాం కోఆర్డినేటర్ లయన్ మదన్మోహన్ రేపాల. రీజియన్ చైర్పర్సన్గైన అశోక్ రెడ్డి గట్టుపల్లి. జోన్ చైర్ పర్సన్ లైన్ శ్రీనివాస ఎర్ర మాద. లయన్ పిచ్చయ్య నిమ్మల. లయన్ శంకర్ రెడ్డి మందడి. లయన్ రాజశేఖర్ చందా. లయన్ సత్యనారాయణ వీరవెల్లి. సైదులు తంతనపల్లి మదన్మోహన్ రేపాల సొల్లేటి ప్రభాకర్ . తదితరులు పాల్గొన్నారు

# గోవులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ. యోగేష్ గౌతమ్ .



**నారాయణపేట టౌన్, జూన్ 08 మనసాక్షి :-**

జిల్లా పరిధిలో ఎవరైనా గోవులను అక్రమంగా రవాణా చేసిన, వధించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.
జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఉదయం జిల్లా పోలీస్ అధికారులతో, పశు వైద్య అధికారులతో, విశ్వహిందూ పరిషత్ నాయకులు, పశువుల వధశాల వారితో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాను అడ్డుకొనుటకు తీసుకోవాల్సిన చర్యలు గురించి, అందులో ఉపయోగించే చట్టాలు, చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి తదితర విషయాలపై పి పి టి ద్వారా అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో గోవుల అక్రమ రవాణాను, అక్రమ వధను అరికట్టాలని ఎస్పీ తెలిపారు. కర్ణాటక నుండి గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లా పరిధిలో 02 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామన్నారు. అవి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న జలాల్పూర్ చెక్ పోస్టు, 2) కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్ లుఏర్పాటు చేశా మన్నారు. చెక్పోస్ట దగ్గర పోలీసు, వెటర్నరీ అధికారులు, ఆర్ టి ఓ స్టాఫ్ అందరు కలిసి పకడ్బందీగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి గోవుల అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లాలోని పశువుల సంతలో కోస్గి, మద్దూర్ లో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు, పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి



పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, లేదా కంట్రోల్ రూమ్ 8712670399 కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకోనీ గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. బక్రీద్ పండుగ వరకు సంబంధిత మండలాలలో పోలీస్ అధికారులు పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. బక్రీద్ పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా

పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి డి ఎస్ పి మహేష్, ఆర్టీవో మేఘ గాంధీ, సిఐ లు శివ శంకర్, చంద్ర శేఖర్ , రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, జిల్లా ఎస్ఐ లు, వెటర్నరీ డాక్టర్లు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం..

### జోగిపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శాలిని నేషనల్ లోక్ అదాలత్ లో 96 కేసుల పరిష్కారం



**అందోలు, జూన్08, మనసాక్షి:**

లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ కరుదుర్చుకొని సత్వర న్యాయం పొందవచ్చని జోగిపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శాలిని అన్నారు. శనివారం జోగిపేట కోర్టులో నేషనల్ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కక్షిదారులు కేసులను రాజీ కుదుర్చుకోవడం వల్ల విలువైన సమయాన్ని , డబ్బును ఆదా చేసుకవచ్చన్నారు. ఇందులో సివిల్, క్రైం,బ్యాంకు కేసులు పరిష్కరించబడ్డాయని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతీకారాలకు పోకుండా రాజీకుదుర్చుకోవడమే మంచిదన్నారు. క్షణికావేశంలో తప్పుచేసి కోర్టుల చుట్టు తిరిగి సమయం వృధా చేసుకోవద్దని సూచించారు. ఎలాంటి ఖర్చు లేకుండా కక్షిదారులకు న్యాయ సేవలు అందించాలన్న లక్ష్యంతోనే లోక్‌అదాలత్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసుల్లో ఉన్న వారు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడమే మంచిదని దీని ద్వారా సమయం కూడా వృధా కాకుండా ఉంటుందని న్యాయ చట్టాలను అందరూ గౌరవించాలన్నారు. కేవలం రాజీ కుదుర్చుకునేందుకు వీలున్న కేసులను మాత్రమే రాజీ కుదురుస్తారన్నారు. జోగిపేటలో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా 96 కేసులు పరిష్కరించబడ్డాయన్నారు.కార్యక్రమంలో ఏపీపీ స్వాతి గౌడ్, సీనియర్ న్యాయవాదులు ఎస్.నారాయణరెడ్డి, పీజే విఠల్‌రెడ్డి, న్యాయవాదులు మల్లేశం, ఆర్.నర్సింలు, క్రిష్ణ, సిద్దన్నలతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లోని గుణాత్మక విద్య..!

**కంగ్టి, జూన్ 08, మన సాక్షి :-**



సర్కార్ బడుల్లోనే విద్యార్థులకు గుణాత్మక విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, సిఆర్పి తులసి రామ్ అన్నారు.సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల ఎడ్లరెగడి తండా శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తండా లో ర్యాలీ నిర్వహించి బడిబాట కరపత్రాలను పంపిణీ చేశారు. విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**" విద్యార్థుల గుర్తించి.. బడిలో చేర్పించి "**

బడీడు పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యమని ప్రధానోపాధ్యాయులు రమేష్, శ్రీ విజయ అన్నారు.కంగ్టి మండల జంమ్గి బి గ్రామంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పిల్లల వివరాలు నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తున్నారు. ఎస్ఎంసి మాజీ చైర్మన్ గంగాధర్, అంగన్వాడి టీచర్ అంజలి, విద్యార్థులు ఉన్నారు.

# కార్పొరేటర్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 8 మనసాక్షి**



ప్రజ సమస్యలపై మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ శివపురి లోని తన కార్యాలయం లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కారానికి సూచనలు ఇవ్వడం, కొత్త పనుల కోసం విజ్ఞాపన పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ ముఖ్యంగా కరెంటు తీగల పైన వున్నా చెట్ల కొమ్మలు, వీధి దీపాల నిర్వహణ టైమర్ ఇష్యూస్, కొత్త డ్రైనేజీ పైప్ లకు విజ్ఞప్తి, రేషన్ కార్డుల కొరకు విజ్ఞప్తి, పెన్షన్ ల కొరకు విజ్ఞప్తి, గుర్రపు డెక్క, దోమల నివారణ, నాలా డిసైలటింగ్, స్కూల్ జోన్ లలో స్పీడ్ బ్రేకర్స్ తదితర సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించమని కోరారు. ఈ కార్యక్రమం లో వాటర్ వర్క్స్ సిబ్బంది ప్రణయ్, అజయ్, జి హెచ్ ఎం సి సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తుల విరాళం అభినందనీయం

**కూకట్ పల్లి, జూన్ 8 (మన సాక్షి ):**



కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం అభివృద్ధికి హనుమాన్ దీక్ష బూనిన స్వాములు తమ వంతు విరాళంగా రూ.35,500/- (ముప్పై ఐదు వేల ఐదు వందలు) లతో వంట సామాగ్రి ని అందించడం అభినందనీయమని బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి , ఆలయ కమిటీ అధ్యక్షుడు పేర్ని ధర్మారావు అన్నారు . గత 41 రోజులుగా హనుమాన్ దీక్ష చేపట్టిన హనుమాన్ భక్త బృందం స్వాములు జూన్ 1న హనుమాన్ జయంతి సందర్భంగా దీక్ష విరమణ చేశారు . సుమారు 70 మంది హనుమాన్ భక్తులు నిత్యం పూజలు చేసుకునేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసి సహకరించిన సందర్భంగా ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు స్వాములందరూ కలిసి ఆలయానికి కావలసిన పలు వంట సామాగ్రిని శనివారం ఆలయ కమిటీ, బస్తీ కమిటీ సభ్యులకు అందజేశారు . ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములు ప్రతి ఏడు మాల విరమణ అనంతరం ఆలయానికి కావలసిన సామాగ్రిని ఇతర వస్తువులను అందజేస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు అన్నారు. ప్రతి ఒక్కరికి శ్రీ సీతారామాంజనేయ స్వామి కరుణాకటాక్షాలు సిద్ధిస్తూ అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొడ్ల రాంరెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ , బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ , సభ్యులు చర్ల రామకృష్ణారెడ్డి ,అనంత రాములు, దశరథ్ , తిరుపతి రెడ్డి , తడకల రాజిరెడ్డి గురు స్వాములు కృష్ణారెడ్డి, మారుజోడు శంకర్, కుల్ల రాజు, మినుముల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ చారి, ఎల్లకొండ జయకుమార్ గుప్త,మహేందర్, జగన్ మోహన్ రావ్,అజేయ్, శ్రీకాంత్, హరి, పుష్కన్ రెడ్డి, యాదగిరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆనంద్ బాగ్ ఆనంద నిలయుడికి ప్రత్యేక అలంకరణ

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 8 మనసాక్షి**




అలంకారాలకు నిలయం ఆనంద్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో నేటి శనివారం ఆనంద నిలయుడికి ప్రత్యేక అలంకరణ గావించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. ప్రత్యేక అలంకరణలో శ్రీవారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు దేవాలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారని ఆలయ ఈఓ ఏ బి రవీందర్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు, కొండపాక వేణు గోపాల చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మృగశిర కార్తె సందడి.....!

**నేలకొండపల్లి, జూన్ 8 మన సాక్షి:**



మండలం లోని వివిధ గ్రామాలలో మృగశిర కార్తె సందడి నెలకొంది. చేపలు కోసం చాలా దూరం వెళ్లి కొనుగోలు చేసి వచ్చారు. గ్రామాలలోకి వచ్చిన చేపలు కిలో రూ.200 వరకు హెచ్చించి కొనుగోలు చేశారు: అయినప్పటికీ చేపల కు గిరాకి బాగా ఉంది. ఇటీవల చెరువులు ఎండిపోవటంతో, సుధూర ప్రాంతాల నుంచి చేపలు తీసుకొచ్చి చేపల విక్రయాలు చేపట్టారు. మృగశిర కార్తె రోజున చేపలు తింటే మంచిది అనే సాంప్రాదాయం వలన చేపల విక్రయాలు పెరిగాయి.

## గ్లోబల్ సమ్మిట్ లో చెన్నారం రైతు ఆదర్శ రైతు రామకృష్ణ

**నేలకొండపల్లి, జూన్ 8 మన సాక్షి:**




హైద్రాబాద్ లో రెండు రోజుల పాటు జరిగిన 2020-24 గ్లోబల్ రైస్ సమ్మిట్ లో నేలకొండపల్లి మండలం లోని చెన్నారం గ్రామానికి చెందిన మంకెన రామకృష్ణ అనే రైతు పాల్గొన్నారు. రైతు ప్రతినిధి గా జిల్లా నుంచి ముగ్గురు కు అవకాశం కల్పించారు. వారిలో చెన్నారం కు చెందిన ఆదర్శ రైతు రామకృష్ణ శనివారం సదస్సు లో పాల్గొని ప్రసంగించారు. సహజ వ్యవసాయం ... భూమి లో సారం... పంట ఉత్పత్తుల పై ప్రసంగించారు. దేశ, విదేశాల నుంచి జాతీయ స్థాయిలో జరిగిన సమ్మిట్ లో పాల్గొని ప్రసంగించటం పలువురు శాస్త్రవేత్తల ద్వారా అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నానని, సమ్మిట్ లో హైబ్రిడ్, ఆర్గానిక్ పంటల సాగు లో మేళుకువలు తెలుసుకున్నారు. సదస్సు లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని రామకృష్ణ పేర్కొన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన శంకర్‌పల్లి యువతి

**శంకర్‌పల్లి: జూన్ 08: (మన సాక్షి):**



జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష 2024-25 లో పొద్దుటూరు విద్యార్థి గండిచర్ల దీపిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. శంకర్‌పల్లి మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన గండిచర్ల గోవర్ధన్ రెడ్డి మాధవిల కూతురు దీపిక జాతీయస్థాయిలో దేవిక 2672 ర్యాంక్ సాధించి (99.88) అందరినీ అబ్బుర పరిచింది. మూడు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలో ర్యాంక్ సాధించింది. మియాపూర్ లోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ (బైపీసీ ) రెండో సంవత్సరం పూర్తి చేసి గత నెలలో జరిగిన నీట్ ప్రవేశ పరీక్ష రాసింది. ఇంటర్మీడియట్లో 1000 మార్కులకు గాను 974 సాధించింది. కాగా తమ కూతురు దీపిక ఉత్తమ ప్రతిభ కనబరచడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# సినీరంగంలోనూ రామోజీ ముద్ర






ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు (88) శనివారం ఉదయం కన్నుమూశారు. ఇక రామోజీ రావు మృతితో మీడియా రంగంతో పాటు సినీ రంగం శోకసంద్రంలో మునిగిపోయింది. రామోజీరావు కెరీర్‌లో కీలక మలుపు అంటే ఈనాడు పత్రికను మొదలుపెట్టడమే. వైజాగ్ వేదికగా 1974లో ఈనాడు పత్రికను ప్రారంభించిన ఆయన దాని ద్వారా కొన్ని వేలమంది పాత్రికేయులను తయారు చేశారు. దీని తర్వాత 1995 ఆగస్టులో తెలుగు ప్రేక్షకుల కోసం ఈటీవీని ప్రారంభించారు. తక్కువ సమయంలోనే ఈ ఛానల్ అభిమానులు మనసులను దోచుకుంది. ఇక ఈటీవీలో వచ్చే రాత్రి 9 గంటల వార్తలకు అయితే ఇప్పుడు కూడా జనాలు ఆసక్తిగా చూస్తారు. మరోవైపు సినీ రంగంలో కూడా రామోజీ రావు విశేష కృషి చేశారు. తన సోంత నిర్మాణ సంస్థ ఉషాకిరణ్ మూవీస్ బ్యానర్‌పై ఇప్పటివరకు వివిధ భాషల్లో 87 సినిమాలు నిర్మించారు. ఈ బ్యానర్‌తోనే టాలీవుడ్ నటులు ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, దర్శక దిగ్గజం రాజమౌళి తదితరులు సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇక ఉషాకిరణ్ మూవీస్ బ్యానర్‌లో చివరిగా 2015లో రాజేంద్రప్రసాద్ నటించిన దాగుడుమూత దండాకోర్ సినిమా వచ్చింది. కేవలం పెద్ద తెరకు మాత్రమే పరిమితం కాకుండా బుల్లితెరపై తన సత్తా చూపించారు. భాగవతం, అన్వేషిత, ఎండమావులు, ఆడపిల్ల, పంచతంత్రం లాంటి బ్లాక్ బస్టర్ ధారవాహికలను అందించారు. కాలంతో పాటు మారుతూ.. రీసెంట్‌గా ఓటీటీలో కూడా ఎంట్రీ ఇచ్చారు రామోజీ రావు. ఈనాడు గ్రూప్ నుంచి వచ్చిన ఓటీటీ వేదిక ఈటీవీ విన్. కేవలం తెలుగు సినిమాలతో పాటు తెలుగు ధారవాహికలు, ప్రోగ్రామ్స్ ఈ ఓటీటీలో ప్రసారం అవుతుంటాయి.



## సమంత ఇంకా కోలుకోలేదా? అవన్నీ అందులో భాగమేనా?

స్టార్ హీరోయిన్ సమంత.. కొన్ని నెలల క్రితం మయోసైటిస్ వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. యశోద సినిమాలో నటిస్తున్న టైమ్ లో ఆమెకు వ్యాధి ఉన్నట్లు తెలియగా.. కొద్ది రోజులు బ్రేక్ తీసుకుని షూటింగ్ కంప్లీట్ చేసింది. ఆ తర్వాత తాను అప్పటికే కమిట్ అయ్యి ఉన్న విజయ్ దేవరకొండ ఖుషి, సిటాడెల్ వెబ్ సిరీస్ ను పూర్తి చేసింది. ఆ సమయంలో అనేక ఇబ్బందులు కూడా ఎదుర్కొన్నట్లు ఇటీవల తెలిపింది.అయితే హెల్త్ బాగా లేకపోవడం వల్ల అనేక ప్రాజెక్టుల నుంచి సమంత తప్పుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత విదేశాలకు వెళ్లి ట్రీట్మెంట్ తీసుకుంది. సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఆ సమయంలో సోషల్ మీడియాలో తన హెల్త్ అప్డేట్స్ ఇస్తుండేది. ఇటీవల ఇండియాకు తిరిగొచ్చింది. త్వరలోనే సిటాడెల్ సిరీస్ తో అలరించనుంది. తన సొంత నిర్మాణ సంస్థపై మా ఇంటి బంగారం మూవీని కూడా అనౌన్స్ చేసింది.దీంతో సమంత హెల్త్ పరంగా సెట్ అయిందని అంతా అనుకున్నారు. వరుస సినిమాలతో మళ్లీ అలరించనుందని ఆశిస్తున్నారు. ఇదే సమయంలో ఇప్పుడు నెట్టింట సమంత ఆరోగ్యానికి సంబంధించి జోరుగా చర్చ సాగుతోంది. సామ్ హెల్త్ ఇంకా సెట్ అయినట్లు లేదని కొందరు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇంకా పలు సమంత ట్రీట్మెంట్లు తీసుకుంటుందని చెబుతున్నారు.అందుకు సమంత లేటెస్ట్ పోస్ట్ ఎగ్జాంపుల్ గా చూపిస్తున్నారు. సమంత.. లేటెస్ట్ గా రెడ్ లైట్ థెరపీ డేట్ అంటూ ఇన్ స్టాగ్రామ్ లో స్టోరీ పోస్ట్ చేసింది. అందులో రూమ్ అంతా రెడ్ లైట్ తో ఉండగా.. సామ్ రిలాక్స్ మోడ్ లో ఉన్నట్లు కనిపించింది. సామ్ ముందు తన పెట్ కూడా ఉంది. దీంతో ఈ రెడ్ లైట్ థెరపీ కూడా మయోసైటిస్ సంబంధించిన ఓ ట్రీట్మెంట్ గా తెలుస్తోంది.ఇంతకుముందు.. ఐస్ టబ్ బాత్, క్రియో థెరపీ, న్యూరో నెర్డ్, ఇన్- ఫ్రారెడ్ సానా, ఎల్ ఈడీ లైట్ థెరపీ వంటి వివిధ చికిత్స తీసుకుంటున్నట్లు పలు విధాలుగా సమంత తెలిపింది. రోజూ ధ్యానం కూడా చేస్తున్నట్లు ఇటీవల చెప్పింది. దీంతో సామ్.. ఇంకా సైడ్ ఎఫెక్ట్స్ తో బాధపడుతుందని అంతా చెబుతున్నారు. ఎక్కువగా మందులు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాకపోవడం వల్ల, వివిధ చికిత్సలు తీసుకుంటుందని అంటున్నారు. ఇంకొన్ని రోజులు పాటు కొనసాగిస్తుందని చెబుతున్నారు. మరి ఇందులో నిజమెంతనేది తెలియదు.



## అన్నీ ప్రతికూలంగా ఉన్నా ఇంటికి ఫోన్ చేయలేదు: తాప్సీ

తాప్సీ పన్నూని తలవగానే రెండు విషయాలు గుర్తుకొచ్చాయి. తెరపై తాను పోషించే బలమైన పాత్రలు ఒక కోణం అనుకుంటే.. ప్రత్యర్థుల విషయంలో రెబల్‌లా ప్రవర్తించే స్వభావం మరో కోణం. దీనర్థం తాప్సీ దృఢమైన వ్యక్తి అని చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఏది ఏమైనా కానీ మరొక ఆసక్తికరమైన గుణం తాప్సీ తన వృత్తిలో కనబరిచే శ్రద్ధ. చాలా వాస్తవికంగా, చాలా నిజాయితీగా మాట్లాడుతుంది తాప్సీ.ఇప్పుడు కాస్మోపాలిటన్ కవర్ పేజీపై దర్శనమిచ్చిన తాప్సీ మ్యాగజైన్ ఇంటర్వ్యూలో తన కాలేజ్ డేస్ (15-20 వయసులో) ని తలచుకుంది. తనను కాలేజీలో అబ్బాయిలు ఎక్కువగా ఇష్టపడేవారని తెలిపింది. అయితే అప్పట్లో ఫ్యాషన్ సెన్స్ పరంగా ఏది స్టైలిష్, ఏది కాదో కూడా నేను పట్టించుకోలేదని తెలిపింది. నేను బ్యాగీ ప్యాంట్లు, వదులుగా ఉన్న షర్టులను భయంకరంగా ధరించాను. నాకు మాత్రం %-%ఈ లుక్ కూల్ గా ఉంది%-% అనిపించింది. కాబట్టి కూల్ నెస్ గురించి నా ఆలోచన నా వయస్సులోని ఇతర అమ్మాయిలలో కనిపించదు.. అని తెలిపింది.తర్వాత 20-30 దశాబ్దం వచ్చింది. ఈ వయసులో నేను ఎవరు, నాకు ఏది ఇష్టం, ఏది ఇష్టం లేదు? వంటివి ఆలోచించేదానిని. పాఠశాల నుండి కళాశాలకు వెళుతున్న రోజులు గమ్మత్తయినవి. మనం జీవితాన్ని తగినంతగా చూడలేదు లేదా ఏం చేయాలనుకుంటున్నామనే దాని గురించి నిర్ణయం తీసుకోవడానికి తగినంత ప్రయాణం చేయలేదు.. కానీ మనం ఇంకా మన మార్గాన్ని ఎంచుకోవాలి. ఇది మన వ్యవస్థలో సమస్యగా ఉందని నేను భావిస్తున్నాను.. అని తాప్సీ తెలిపింది.ఆ సమయంలో సాధారణంగా జీవితం గురించి నాకు పెద్దగా తెలియదు. నేను ఒక దిశను కనుగొనడానికి ప్రయత్నిస్తున్న కాలమది.. అలాగే ఆ వయసులో అందరూ మనల్ని చాలా భయపెడతారు. సరిగ్గా ఏదీ జరగకపోతే చాలా సంవత్సరాల విలువైన సమయాన్ని కోల్పోతామని భయపెడుతుంటారు. నేను నా 20 ఏళ్ళ వయసులో దక్షిణాది సినీపరిశ్రమలో పని చేస్తున్నాను.. పరిస్థితులు నిజంగా నాకు అనుకూలంగా లేనందున చాలా ఆలోచిస్తున్నాను.. కానీ నటిగా కెరీర్ వర్కవుట్ కాలేదని మా ఇంటికి ఫోన్ చేసి మాట్లాడాలా? నా హృదయం- మనస్సు ఏకం కానందున నేను పరిశ్రమలో చేస్తున్న ఈ పనులను ఆనందించలేకపోయాను...కానీ నేను చాలా భయపడ్డాను.. ఎందుకంటే నేను ఈ వృత్తిని ఎంచుకునే నిర్ణయం తీసుకున్నాను. ఇప్పుడు నేను వెనక్కి వెళితే నా సమాజంలో ఇబ్బంది పడతానా? నేను నిజంగా కోరుకున్న పరిశ్రమలోకి వచ్చానని భావించేప్పటికి నాకు 30 ఏళు ... ఇప్పుడు నేను జీవితాన్ని.. నన్ను నేను బాగా అర్థం చేసుకున్నాను...ఇప్పుడు నేను స్పష్టమైన నిర్ణయాలు తీసుకోగలను. ఇతర వ్యక్తుల ప్రభావం మనపై ఉండకూడదని గ్రహించాను. ఈ స్వీయ-సాక్షాత్కారం నా 30 ఏళ్లలో నాకు రావడం ప్రారంభమైంది.. అని తాప్సీ తెలిపింది.

## 'మనమే' బుకింగ్స్.. ఈ రేంజ్ లో కొనసాగితే..



టాలీవుడ్ లో డిఫరెంట్ కథలతో మంచి హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్నాడు హీరో శర్వానంద్.టాలీవుడ్ లో డిఫరెంట్ కథలతో మంచి హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్నాడు హీరో శర్వానంద్. అతను ఎలాంటి సినిమా చేసిన కూడా అందులో కొన్ని మంచి ఎలిమెంట్స్ ఉంటాయి అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఆకట్టుకునే విధంగా ఇప్పటికే చాలా సినిమాలు చేశాడు. ఇక సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా కొనసాగుతున్న తన కెరీర్ ఇప్పుడు మనమే సినిమాతో మరో సక్సెస్ అందుకోవడానికి సిద్ధమవుతున్నాడు.ఇక ఈ సినిమా టాక్ ఎలా ఉన్నా కూడా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ మాత్రం స్టడీ గానే ఉన్నాయి. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన మనమే సినిమాకు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించాడు. ఇక ఈ యంగ్ కాంబినేషన్లో వచ్చిన ఈ సినిమాలో కొన్ని ఫ్యామిలీ ఎమోషన్స్ బాగా వర్క్ అవుట్ అయ్యాయి. దీంతో ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మొదటి రోజు మంచి రెస్పాన్స్ వచ్చింది.రివ్యూలు కాస్త అటు ఇటుగా ఉన్నప్పటికీ కూడా ఎలాంటి వల్గారిటీ లేకుండా చాలా క్లీన్ మూవీ అని మరొక టాక్ రావడంతో రెస్పాన్స్ కూడా మెల్లమెల్లగా పెరుగుతోంది. ఇక వీకెండ్ కూడా ఈ సినిమాకు బాగా కలిసి వచ్చే అవకాశం ఉంది. పోటీగా కూడా పెద్దగా సినిమాలు ఏమీ లేవు కాబట్టి ఈ వారం మనమే సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ అందుకునే అవకాశం ఉంది.శనివారం కూడా అడ్వాన్స్ బుకింగ్ తో ఈ సినిమా మంచి కలెక్షన్స్ అందుకునే అవకాశం ఉన్నట్లుగా అనిపిస్తుంది. చివరి 24 గంటలలో ఈ సినిమాకు బుక్ మై షో లో 55 వేలకు పైగా టికెట్లకు పైగా అమ్ముడుపోయాయి. దీన్ని బట్టి సినిమాకు ఆదరణ ఏ తరహాలో పెరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. మనమే సినిమాలో కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే.ఆమె కూడా ఈ సినిమాతో సక్సెస్ అందుకుని మళ్లీ ఫామ్ లోకి రావాలని అనుకుంటుంది. ఇక సినిమాకు మొదటి రోజు బాక్సాఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ అయితే వచ్చింది. ఇక శనివారం కూడా ఇదే తరహాలో రెస్పాన్స్ అందితే ఆదివారం కూడా కలిసి వచ్చినట్టే. ఈ వారంలోనే సినిమా ఇలానే కలెక్షన్స్ అందుకుంటే బ్రేక్ ఈవెన్ టార్గెట్ కూడా తొందరగానే పూర్తవుతుంది.

## మీనాక్షి ముందు శ్రీలీల జుజుబీ!

మీనాక్షి చౌదరి కెరీర్ జెట్ స్పీడ్ తో పరుగులెడుతోంది .'గుంటూరు కారం' తర్వాత అమ్మడు ఒక్కసారిగా ఊపందుకుంది. మీనాక్షి లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. రెండుకాదు..మూడు కాదు. ఏకంగా ఆరు సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. వరుణ్ తేజ్ తో 'మట్కా', దుల్కార్ సల్మాన్ తో 'లక్కీ భాస్కర్', తలపతి విజయ్ తో ' ది గ్రేటెస్ట్ ఆఫ్ టైమ్', మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' లాంటి పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తోంది. మరో రెండు సినిమాలకు సైన్ చేయడానికి సిద్దంగా ఉంది.ఇవి గాక అమ్మడికి ఇతర భాషల నుంచి ఛాన్సులు క్యూ కడుతున్నట్లు నెట్టింట జోరుగా ప్రచారం సాగుతుంది. ఇదంతా గుంటూరు కారం సక్సెస్ తోవచ్చిన అవకాశాలు అనుకుంటే తప్పే అవుతుంది. ఎందుకంటే అమ్మడు అందులో పోషించింది చిన్న పాత్రే. మహేష్ కి పెయిర్ కానే కాదు. కానీ ఆ సినిమా తర్వాతే ఇన్ని వేగం పెంచింది అన్నది వాస్తవం. వాస్తవానికి ఈ రేంజ్ లో సినిమాలు చేయాల్సింది శ్రీలీల. అందులో మహేష్ కి జోడీగా నటించింది ఆ బ్యూటీనే.కుర్చీ పాటతో శ్రీలీల రేంజ్ అంతకంకు పెరిగింది. అంతకు ముందే మాస్ ఆడియన్స్ లోకి బలంగా వెళ్లింది. ఆ ఊపు చూసి టాలీవుడ్ లో శ్రీలీలకి తిరుగుండదనుకున్నారంతా. ఛాన్సులన్నీ అమ్మడివే అనుకున్నారంతా. మహేష్ రేంజ్ హీరోల నుంచి టైర్ -2 హీరోల వరకూ అంతా ఆమెకే ఛాన్సులిస్తారని భావించారు. కానీ బయట మార్కెట్ లో సన్నివేశం మరోలా కనిపిస్తుంది. గుంటూరు కారం తర్వాత శ్రీలీల ఒక్క సినిమాకి కూడా సైన్ చేయలేదు.పవన్ కళ్యాణ్ తో కమిట్ అయిన'ఉస్తాద్ భగత్ సింగ్' చేతిలో ఉన్న అది డిలే అవుతుంది. అది ఎప్పుడు పూర్త వుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది అన్నది కూడా చెప్పలేని పరిస్థితి. దీంతో అమ్మడు కోలీవుడ్ వైపు చూస్తోంది. ఇప్పటికే అక్కడ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఓ కాలేజీ ఈవెంట్ లో ఈ విషయం రివీల్ చేసింది. మొత్తానికి శ్రీలీల పరిస్థితి ఎలా ఉందంటే? పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లేనని నెటి జనులు కామెంట్లు పెడుతున్నారు.



Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.No.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.